



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




సూర్యలంక బీచ్ ఏరియల్ వ్యూ 3

# సంక్షేమంలో మరో మైలురాయి

- ఈ ఏడాదీ సవాళ్లను అధిగమించి
- అంతకుమించి ఫలితాలు సాధిద్దాం
- 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ
- పోలవరం పూర్తయితే మనతో పోటీ పడలేరు
- అమరావతి ప్రపంచానికే స్ఫూర్తిదాయకం
- అభివృద్ధిలో రాజధాని రైతుల భాగస్వామ్యం
- నల్లమల సాగర్‌తో ఎవరికీ నష్టం జరగదు
- పోలవరం మిగులు నీళ్లు తెలంగాణ వాడుకోవచ్చు
- వారు ప్రాజెక్టులు కట్టినప్పుడు మేము అడ్డు చెప్పలేదు
- గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు
- నేడు మద్యం బాటిళ్లు పెట్టి దుర్మార్గానికి పాల్పడ్డారు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్ష

2



సవాళ్లను అధిగమించి 2025 మంచి ఫలితాలను సాధిం చాం.. ఈ ఏడాదీ అంతకుమించి ఫలితాలు రాబట్టాలి. సంక్షేమ పాలనలో కొత్త మైలురాయిని దాటామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్షించారు. అమరావతి స్ఫూర్తిదాయక ప్రాజెక్టు.. పోలవరం పూర్తయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదు. నల్లమల సాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు. పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తాం. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్.. ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతాం..మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లాగే పౌరసేవలోనూ స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్‌తో మంచి ఫలితాలు వస్తాయి. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తు న్నాం. ఈ ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. గత ప్రభుత్వంలో తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయి. నేడు ఖాళీ మద్యం బాటిళ్లను పెట్టి దేవు డితో కూడా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.





## నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు

సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లారు. ఏటా కుటుంబసభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్రబాబు ఈ ఏడాది కూడా స్వగ్రామం లోనే పండుగ జరుపుకోనున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి మంగళవారం సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. నారావారిపల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు. 3





## చరిత్రను తిరగరాశారు

- హైవే నిర్మాణంలో రికార్డులు గర్వకారణం
- సమష్టిగా పనిచేసిన బృందానికి అభినందనలు
- అమరావతి నుంచి బెంగుళూరు రోడ్డు వేస్తాం
- గిన్నిస్ రికార్డులపై సీఎం చంద్రబాబు అభినందన
- మీ వల్లే సాధ్యమైందని నితిన్ గడ్కరీ ప్రశంసలు

3

రహదారుల నిర్మాణంలో నాలుగు గిన్నిస్ రికార్డులు గర్వ కారణమని సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. అమరావతి నుంచి బెంగుళూరుకు నేరుగా రోడ్డును వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్‌కు అమరావతి- బెంగుళూరు రోడ్డుగా దీనిని పేరు పెట్టాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఏపీ ప్రభుత్వం సహకారం వల్లే వేగంగా పను లు చేపట్టేందుకు ఆస్కారం కలిగిందని చంద్రబాబుకు ధన్య వాదాలు తెలిపారు.



## షిరిడీ సాయినాథుని సన్నిధిలో లోకేష్ 4

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, సతీమణి బ్రాహ్మిణి సోమవారం షిరిడీ సాయినాథుని దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు వారికి స్వాగతం పలికి సత్కరించారు.

## భక్తుల మనోభావాలపై జగన్ దండయాత్ర

- గతంలో గోబెల్స్ ప్రచారం గురించి విన్నాం
- ఇప్పుడు అబద్ధాలతో జగన్ బెల్స్ చూస్తున్నాం
- సమాచార శాఖ, మంత్రి కొలుసు

9

## ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక

ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లుల విడుదల

7

పోలవరం-నల్లమల సాగర్‌తో

## తెలంగాణకూ ఉపయోగం

- అపోహలు వద్దు..ఐక్యతే ముద్దు
- ప్రాజెక్టుతో ఎటువంటి నష్టం ఉండదు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

గోదావరి నదికి సంబంధించి ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్ట్ వల్ల ఎవరికీ నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు సీజేఐ సూచనల మేరకు ఈ ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ వేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. అపోహలు విడనాడి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 4



## జగన్‌రెడ్డీ..అమరావతిపై ద్వేషం ఎందుకు?

- నాడు పార్లమెంట్‌లో అనుకూలంగా ఓటు
- నేడు రాజధానిపై విషప్రచారం తగునా..
- నాగరికత గురించి ముందు తెలుసుకోండి
- ప్రజల మధ్య చిచ్చు పెట్టే చర్యలను మానుకోండి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

6



# సంక్షేమంలో మరో మైలురాయి

- ఈ ఏడాదీ సవాళ్లను అధిగమించి
- అంతకుమించి అత్యుత్తమ ఫలితాలు సాధిద్దాం
- పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం ఏపీ
- 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ
- విద్యుత్ యూనిట్‌కు రూ.1.19 తగ్గించటమే లక్ష్యం
- ఈ ఏడాదిలోనే భూ రికార్డుల పూర్తి ప్రక్షాళన
- జీ రామ్‌జీతో కమ్యూనిటీ ఆస్తుల పెరుగుదల
- అమరావతి ప్రపంచానికే స్ఫూర్తిదాయకం
- అభివృద్ధిలో రాజధాని రైతుల భాగస్వామ్యం
- నల్లమల సాగర్‌తో ఎవరికీ నష్టం జరగదు
- పోలవరం మిగులు నీళ్లు తెలంగాణ వాడుకోవచ్చు
- వారు ప్రాజెక్టులు కట్టినప్పుడు మేము అడ్డు చెప్పలేదు
- గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రను దెబ్బతీశారు
- నేడు మద్యం బాటిళ్లు పెట్టి దుర్మార్గానికి పాల్పడ్డారు
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): సవాళ్లను అధిగమించి 2025లో సాధించిన ఫలితాలకు మించి ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వం సమైన వ్యవస్థలను గాడిన పెట్టి సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు.

2025 ఏడాదిలో మంచి ఫలితాలతో ప్రజల ఆశల్ని నిలబెట్టి విశ్వాసాన్ని మళ్లీ నింపామని తెలిపారు. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివా లయంలోని 5వ బ్లాకులో మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో కనీసం అప్పు తీసుకునే వెసులు బాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేయగలిగామని పేర్కొన్నారు.

'తల్లికి వందనం ద్వారా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు వేశాం. స్త్రీశక్తి ద్వారా 3.5 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారు. దీని కోసం ఇప్పటివరకూ రూ.1114 కోట్లు వ్యయం చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశాం. దీపం 2.0 ద్వారా 2 కోట్ల సిలిండర్లను ఇప్పటికి పంపిణీ చేయగలిగాం. దీనికి రూ.2684 కోట్లు వ్యయం చేశాం. ఏడాదిన్నరలో రూ.50వేల కోట్ల మేర సామాజిక పెన్షన్లను అందించటంలో సంక్షేమం లో కొత్త మైలురాయిని సాధించాం. 70 వరకూ పెద్ద పథకాలు, కార్యక్ర మాలు, పనులు చేశాం. సంక్షేమ పాలనలో మరో మైలురాయిని దాటామని పేర్కొన్నారు.

## పోలవరం పూర్తైతే ఏ రాష్ట్రమూ పోటీ పడలేదు

గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారని ఎగతాళి చేశారు. కానీ ఇదొక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు. రాజధాని అభివృద్ధి లో రైతులను భాగస్వాములను చేస్తున్నాం 'పోలవరం అత్యద్భు తమైన ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదు. ప్రతీ ఏటా 3 వేల టీఎంసీల మేర నీరు వృథాగా సముద్రంలోకి వెళ్తోంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నాం. నల్లమల సాగర్ ద్వారా రాయల సీమ, ప్రకాశం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలూ గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకోవచ్చు. పుష్కరా ల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తామని తెలిపారు.

## త్వరలో భోగాపురం విమానాశ్రయం జాతికి అంకితం

విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న ఎయిర్ పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12 వేల కోట్ల రాబట్టి కాపా డుకున్నాం. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామని ఉద్ఘాటించారు. 'దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయి. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్ మారింది. సీఐఐ ద్వారా చేసు కున్న ఒప్పందాలు అన్నీ సాకారం అయితే 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎస్ఐపీబీ ద్వారా 8.74 లక్షల కోట్ల పెట్టుబ డులకు ఆమోదం కూడా ఇచ్చాం. వీటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ కూడా 15 బిలియన్ డాలర్ల పెట్టు బడులతో ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్రానికి పెట్టుబడులు రావటంలో కృషి చేసిన అధికారులు, ప్రభు త్వ విభాగాలను అభినందిస్తున్నాను. అమరావతిలో క్వాంటం వ్యాలీకి త్వరలో ఫౌండేషన్ వేస్తాం. ఆరు నెలల్లో క్వాంటం కంప్యూ టర్ ఇక్కడి నుంచి పనిచేస్తుంది. విద్యుత్ కొనుగోలు ధరను గణనీ యంగా తగ్గించగలిగాం. భవిష్యత్తులో రూ.1.19 పైసల మేర యూనిట్ కొనుగోలు ధర తగ్గించటం లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రిజర్వాయర్‌లలోనూ 970 టీఎంసీ లను నింపగలిగాం. రాయలసీమలోనూ పెద్దఎత్తున నీటిని నిలిపామని వివరించారు.

## కమ్యూనిటీ ఆస్తులు పెరుగుతాయి

12 శాతానికి పైగా గత ఏడాది వృద్ధి సాధించాం. ఈసారి రెండో త్రైమాసికంలోనే 11.28 గ్రోత్ రేట్ సాధించాం.. మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటు. దానికి అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నా. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం తీసుకువచ్చాం. అలాగే పౌరసేవల్లో కూడా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సాధించగలిగితే 2026లో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చు. పట్టాదారు పాస్ పుస్త కాలను రాజముద్రతో జారీ చేస్తున్నాం. గతంలో ఫొటోలు వేసు కుని ఇష్టానుసారంగా వ్యవహరించారు. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. అలాగే రీసర్వే ప్రక్రియను కూడా వేగంగా చేపడుతున్నాం.

గతంలో ఎన్టీఆర్ మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేశారు. ఈ 2026 ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. రిజి స్ట్రేషన్ విభాగంలోనూ పూర్తి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. టెక్నాలజీ వినియో గించుకుని పూర్తి పారదర్శకంగా ఈ వ్యవస్థను మారుస్తాం. ప్రభుత్వ కార్యాలయాల్లో వేగంగా దస్త్రాలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ చట్టాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి. తద్వారా కమ్యూనిటీ ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

## దేవుడితో రాజకీయాలు బాధాకరం

దేశంలో 25 ఏళ్ల క్రితమే పీపీపీ విధానంలో జాతీయ రహ దారుల నిర్మాణం ప్రారంభమైందని, ఇవాళ గిన్నిస్ రికార్డును సాధించే దిశగా రహదారుల నిర్మాణం జరుగుతోందని పేర్కొ న్నారు. చేసిన పనులు సమర్థంగా ప్రజలకు చెప్పుకోవటం ముఖ్యమన్నారు. 'కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం.

శ్రీ వేంకటేశ్వరస్వామిపై ప్రజలకు అంత నమ్మకం. అలాంటి క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయి. పరకా మణిలో దొంగతనం జరిగితే సమర్థించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యితో ప్రసాదం తయారీ, ఖాళీ మద్యం బాటిళ్ల ను తిరుమలలో పెట్టడం లాంటి దుర్మార్గపు పనులకు పాల్ప డ్డారు. దేవుడితో కూడా రాజకీయం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

# హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డులు గర్వకారణం

- సమష్టిగా పనిచేసిన బృందానికి అభినందనలు
- అమరావతి- బెంగుళూరు పేరు పెట్టాలని కోరుతున్నా
- గిన్నిస్ రికార్డులపై వర్చువల్ మీట్‌లో సీఎం చంద్రబాబు
- ఏపీ నుంచి హైవే ప్రాజెక్టులకు పూర్తి సహకారం
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఇది సాధ్యం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు



అమరావతి(చైతన్యరథం): కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో రహదారుల నిర్మాణంలో ప్రపంచ స్థాయిలో రికార్డులను సాధించటం గర్వకార ణమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. బెంగుళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో నాలుగు గిన్నిస్ రికార్డులు సాధించడంపై సత్యసాయి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ల అందరితో కలిసి ఈఉమ్మడి విజయంలో వర్చువల్‌గా పాల్గొంటు న్నాం. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ పరిచయమే. రాజ్‌పథ్ ఇన్ ఫ్రా కామ్ సంస్థను కూడా ప్రత్యేకంగా అభినంది స్తున్నాను. వేగంగా అత్యంత పొడవైన బిటుమిన్‌తో కూడిన 6 లేన్ల జాతీయ రహదారిని వేగంగా నిర్మించి గిన్నిస్ రికార్డును సాధించారు. 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సాధించారు. జనవరి 6నుంచి 11 వరకూ ఏక బిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ కిలోమీటర్ల మేర రోడ్డునిర్మించారు. అలాగే 84.4కిలో మీటర్ల నాలుగు లేన్ల రహదారిని నిర్మించిన రికార్డును తిరగరాశారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్‌వేలు 10 వేల కిలోమీటర్ల మేరవేగంగా చేపడుతున్నారు. అమరావతి నుంచి బెంగుళూరుకు నేరుగా రోడ్డును వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్‌కు అమరావతి-బెంగుళూరు రోడ్డుగా దీనిని పేరు పెట్టాలని కోరుతున్నాను.బృందంగా పనిచేసి విజయం సాధించిన అందరికీ అభినందనలు తెలిపారు.

### ప్రాజెక్టులకు ఏపీ నుంచి పూర్తి సహకారం: గడ్కరీ

భగవాన్ సత్యసాయి ఆశీర్వాదంతో బెంగళూరు-విజయవాడ కారిడార్ నిర్మాణంలో ప్రపంచ రికార్డుల ను సాధించగలిగామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. 'సత్యసాయిజిల్లాలో బెంగుళూరు-విజయ వాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4గిన్నిస్ రికా ర్డులు సాధించటంపై అందరికీ అభినందనలు తెలిపా రు.ఎక్కడా నాణ్యతలో రాజీలేకుండా వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. కొత్త ఆవిష్కరణల ద్వారా జాతీయ రహ దారుల నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాం. వరిగడ్డి ద్వారా బిటుమిన్ తయారీకిసంబంధించి కొత్త ఆవిష్కరణ చోటు చేసుకుంది. దానిని ఉపయోగించ టంలో ఏపీ కూడా భాగస్వామికావాలని కోరుతున్నాను. నైపుణ్యం,ఆవిష్కరణలు, మేధోపరమైన ఆలోచనలు నాణ్యత పెంచి వ్యయాన్ని తగ్గించాలి. అదే సమయంలో పర్యావరణాన్నికాపాడుతూ కాలుష్య రహిత విధానాలు అవలం బించాల్సి ఉంది. అందుకే జాతీయ రహదారుల సంస్థలో ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించగలిగామని వివరించారు.

### నిరంతర అభివృద్ధి, విజన్ దిశగానే చంద్రబాబు ఆలోచనలు

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వేగంగా పనులు చేపట్టేందుకు ఆస్కారం కలిగింది. జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టేందుకు పూర్తి సహకారం ఏపీ ప్రభుత్వం నుంచి అందుతోంది. వాస్తవానికి ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనాల్సి ఉన్నా వివిధ కారణాల వల్ల ప్రత్యక్షంగా హాజరు కాలేకపోయాను. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా ఎదుగు తున్న ఆర్థిక వ్యవస్థ, రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించాల్సి ఉంది. రవాణా వ్యయం 9శాతం కంటే తక్కువగా పరిమితం అయ్యేలా మనం అంతా పనిచేయాల్సి ఉంది.లాజిస్టిక్స్ వ్యయం తగ్గటం ద్వారా మెరుగైన ఫలితాలను, వృద్ధిని సాధించేందుకు వీలు కలుగుతుంది. బెంగుళూరు - విజయవాడ మార్గంలో ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనలను ఆమోదించేందుకు మేం సర్వదా సిద్ధం. ముఖ్యమంత్రి చంద్రబాబు తన జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధికి అంకితం చేస్తూ పనిచేస్తారు. నిరంతరం అభివృద్ధి, విజన్ దిశగానే ఆయన ఆలోచనలు ఉంటాయి. రికార్డులను సాధించటంలో సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.



## సూర్యలంక బీచ్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం చంద్రబాబు, లోకేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సూర్యలంక బీచ్‌ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతి పాదనలతో సూర్యలంక బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిది ద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ.97 కోట్లను కేంద్రం విడుదల చేసింది. షాపింగ్ స్ట్రీట్, పార్కింగ్ సదుపాయాలు, అడ్మి నిస్ట్రేషన్ బిల్డింగ్, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ బిల్డింగ్ పనులు చేపట్టారు. వీటితో పాటు సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్‌లో నారావారిపల్లె వెళ్తున్న సమయంలో ఈ ప్రాంతాన్ని సీఎం, మంత్రి లోకేష్ పరిశీ లించారు.

## నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు

- నేడు కుటుంబసమేతంగా సంక్రాంతి సంబరాలు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- నాలుగురోజుల పాటు స్వగ్రామంలోనే మకాం



అమరావతి(చైతన్యరథం): సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్వగ్రామం నారావారి పల్లెకు వెళ్లారు. ఏటా కుటుంబసభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్రబాబు ఈ ఏడాది కూడా స్వగ్రామంలోనే పండుగ జరుపు కోనున్నారు. సోమవారం మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లతో సచివాలయంలో సమీక్ష అనంతరం సాయంత్రం నారా వారిపల్లెకు చేరుకున్నారు. గ్రామస్తులు, కుటుంబసభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి మంగళవారం సంక్రాంతి సంబరా ల్లో పాల్గొంటారు. నారావారిపల్లెతోపాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ను ప్రారంభించడంతోపాటు శంకుస్థాపనలు చేస్తారు.

### ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు

నారావారిపల్లె గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో మంగళవారం ఉదయం 8 గంటలకు నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం శేషాచల లింగేశ్వరస్వామి దేవస్థానం వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. రూ.70 లక్షలతో ఎ-రంగంపేట--భీమ వరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారం భిస్తారు. నారావారి పల్లెలో 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, రూ.1.4 కోట్లతో పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, సంజీవని ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఇక తిరుపతిలో రూ.45 లక్షలతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర రామ్ నారాయణ్ రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ అటెండెంట్ అమీనిటీస్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్శిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మూలపల్లి లో నీటి సరఫరాకు సంబంధించి నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువుతోపాటు మరో 4 చెరు వులకు నీటిని తరలించేలా రూ.126 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుకు, రూ.10 లక్షల తో పశువుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. ఎస్వీ యూనివర్శిటీ లో పరిశోధన, ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ పరిశోధన ల్యాబ్స్, విద్యా మౌలికవసతుల్లో భాగంగా రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తు కు, రూ.2.91 కోట్లతో చేపట్టే కాపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.

### నాగాలమ్మకు ప్రత్యేక పూజలు

గ్రామ దేవతైన నాగాలమ్మ గుడికి 15వ తేదీన కుటుంబ సమేతంగా వెళ తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహి స్తారు. అదేరోజున నారావారిపల్లె నుంచి అమరావతికి చేరుకుంటారు.

## సూర్యనారాయణ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి(చైతన్యరథం): మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రవిచారం వ్యక్తం చేశారు. వరుసగా నాలుగు సార్లు శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతోపాటు రెండుసార్లు మంత్రి గా సేవలందించారనికొనియాడారు. క్రమశిక్షణతో పార్టీపట్ల అంకిత భావం తో ఆయన పనిచేశారని అన్నారు. ఆయనసేవలు ఎప్పటికీ గుర్తుంటాయని



చంద్రబాబు అన్నారు.అప్పల సూర్యనా రాణ కుటుంబసభ్యులకు సీఎం చంద్ర బాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### లోకేష్ సంతాపం

మాజీ మంత్రి గుండ అప్పల సూర్య నారాయణ మృతికి మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో సంతాపం తెలి పారు. టీడీపీకి వారులేని లోటు తీరనిది. ముక్కుసూటి, నిజాయితీకి మారుపేరైన గుండ అప్పల సూర్య నారాయణ నేటితరం రాజకీయ నాయ కులకు స్ఫూర్తి.. వారి సేవలు చిరస్మర ణీయన్నారు.సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

# షిరిడీ సాయినాథుని సన్నిధిలో లోకేష్

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, సతీమణి బ్రాహ్మిణి సోమవారం షిరిడీ సాయినాథుని దర్శించుకున్నారు. సన్నిధిలో కాకడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు లోకేష్ దంపతులకు స్వాగతం పలికి దుశ్శాలువాతో సత్కరించారు. కాకడ హారతి అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.











### సచివాలయంలో స్వామి వివేకానంద జయంతి

## సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళులు



అమరావతి(చైతన్యరథం): స్వామి వివేకానంద జయంతి సంద ర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సనాతన ధర్మం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహా నీయు డు, యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద. తన ప్రసంగాలతో నవతరానికి దిశానిర్దేశం చేశారు. ఆధునిక భారత నిర్మాణం కోసం వివేకానంద పరితపించారు. లక్ష్య సాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా గమ్యం చేరే వరకు విశ్రమించవద్దని యువత కు పిలుపునిచ్చారు. వివేకానంద స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణానికి కృషిచేద్దామన్న లోకేష్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, మంత్రులు, అధికా రులు పాల్గొన్నారు.




### పోలవరం-నల్లమల సాగర్‌తో

## తెలంగాణకు ఉపయోగం ఉంటుంది

- వివాదాలు వద్దు.. ఐక్యతే ముద్దు
- ఎవరికీ ఎటువంటి నష్టం ఉండదు
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి(చైతన్యరథం): గోదావరి నదికి సంబంధించి ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్ట్ వల్ల ఎవరికీ నష్టం లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు సీజేఐ సూచనల మేరకు ఈ ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ వేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న నేపథ్యంలో సోమవారం రామానాయుడు ఈ విషయమై స్పందిం చారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్పోజ్ చేయడంపై మంత్రి నిమ్మల మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలు బాగుండాలని మొదటి నుంచీ కోరుకుంటున్నామని చెప్పారు. ఏటా వృథాగా సముద్రంలో కలుస్తున్న మూడు వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం. అపోహలు విడనాడి ఇప్పటికైనా సహకరించమని కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణాకు ఎటువంటి నష్టం లేదని ముందునుండి మేం చెబుతూ నే ఉన్నాం. తెలుగు రాష్ట్రాలు సోదర భావంతో కలసి అభివృద్ధి చెందాలనే సిఎం చంద్రబాబు ఆకాంక్ష అని మరో సారి గుర్తు చేశారు. గత 50 ఏళ్లలో గోదావరి వరదనీరు 1,53,000 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలిసి పోయిన సంగతి గుర్తు చేసుకుం టూ ఆవేదన చెందారు. ఈ సంవత్సరం కూడా 4600 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరానికి ఏమాదిరిగా అను మతి ఇచ్చారో, ఆ విధంగా దిగువన పోలవరం-నల్లమలసాగర్‌కు అనుమతి ఇవ్వమంటున్నాం. మా కోరిక సమంజ సమైనది, సహేతుకమైనది.సహజ న్యాయ సూత్రాలకు లోబడినదని తెలిపారు. పోల వరం దగ్గర వరద నీరును ఉపయోగించు కుంటే ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవా లి, లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుంది. అలాంటప్పుడు తెలంగాణ కు నష్టం జరిగే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందనే ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తు న్నా, మేము అడ్డుకోకుండా సహకరించా మన్నారు. పోలవరం-నల్లమలసాగర్ పూర్తయితే మనరాష్ట్ర ప్రయోజనాలు తీరిన తరువాత తెలంగాణకు సైతం ఉపయోగం ఉంటుందని తెలిపారు.





# నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు, లోకేష్



సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లారు. మంగళవారం నారా, నందమూరి కుటుంబసభ్యులు, గ్రామస్తులు, కార్యకర్తలు, నేతలతో కలిసి సంబరాల్లో పాల్గొంటారు. నారావారి పల్లె చేరుకున్న వారికి రంగంపేట వద్ద చంద్రబాబు, లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి లోకేష్ ఫొటోలు దిగారు.










# 19 నుంచి ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

## *పాడి రైతులు ఉపయోగించుకోవాలి : వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు*

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రం ఆపారమైన పశు సంపదకు నిలయమని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలి పారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విజయవాడ క్యాంప్ కార్యా లయంలో మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిచెందిన ఒంగోలు, పుంగనూరు గోజాతులు, శ్రేష్ఠమైన నెల్లూరు, మాచెర్ల గొర్రెల జాతులు, అలాగే ఆశీల్ జాతి కోళ్లు మన రాష్ట్రంలో ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా స్థిరమైన ఆదాయ వనరుగా పశుసంవర్ధన రంగం కొనసాగుతూ, ఈ రంగంపై ఆధారపడిన వారికి ప్రధాన జీవనాధారంగా మారిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 లక్షల కుటుంబాలు పశుసంవర్ధనపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని వెల్లడిం చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు, గేదెలు, 231.49 లక్షల గొర్రెలు మేకలు (దేశంలో 2వ స్థానం), 1078.63 లక్షల కోళ్లు




(దేశంలో 2వ స్థానం) ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2025 సంవత్సరంలో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపు మరియు శాక్ష్మయ పశుపోషణపై అవగాహన పెంచే లక్ష్యంతో రాష్ట్రంలోని 13,257 గ్రామాలలో జన్మభూమి తరహాలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. ఈ శిబిరాల ద్వారా 10,48,980 పశువులకు పశువైద్య సేవలు అందించడంతో పాటు 5,36,387 మంది పశుపోషకులు లబ్ధి పొందారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది రాష్ట్రంలోని అన్ని గ్రామాల లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాలలో ముఖ్యంగా పశువైద్య చికిత్సలు, గర్భ కోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ (గొర్రెలు, మేకలకు సంవత్సరానికి 4 సార్లు, పెద్ద పశువులకు 2 సార్లు), వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధుల నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని పశుపోష కులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, డిప్యూటీ డైరెక్టర్ ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ సాయిగోపాల్, అసిస్టెంట్ సర్జన్ మురళీమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డీ..అమరావతిపై ద్వేషం ఎందుకు?

- **నాడు పార్లమెంట్‌లో అనుకూలంగా ఓటు**
- **నేడు రాజధానిపై విషప్రచారం తగునా..**
- **నాగరికత గురించి ముందు తెలుసుకోండి**
- **ప్రజల మధ్య చిచ్చు పెట్టే చర్యలను మానుకోండి**
- **మళ్లీ అడ్డుకోవాలని చూస్తే మొట్టి కాయలే**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**

మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అని జగన్ వ్యాఖ్యానించడం అతని అవగాహన రాహిత్యానికి నిదర్శనమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "అమరావతి" అనే పేరు పలకడానికి జగన్ మనసు పూర్తిగా అంగీకరించడం లేదు..జగన్ వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రజలతో పాటు సాక్షి విలేకరులు సైతం నవ్వు తున్నారని వ్యాఖ్యానించారు. 2014 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పుడు జగన్ కాంగ్రెస్ ఎంపీగా రాజధానికి అనుకూలంగా ఓటు వేశారని పేర్కొ న్నారు. నాడు సోనియాగాంధీ సమక్షంలో అనుకూలంగా ఓటు వేసి..నేడు వ్యతిరేకించడం దారుణమని పేర్కొన్నారు. "ఆంధ్ర ప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్టు చట్టం చేసి అందులో సెక్షన్ 5(2) ప్రకారం కొత్త రాజధాని ఉండాలని, అంతవరకు సెక్షన్ 5(1) ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అందులో సారాంశమని తెలిపారు. సెక్షన్ 6 ప్రకారం రాజధానికై "ఎక్స్‌పర్ట్ కమిటీ" కేంద్రమే వేసిందని పేర్కొన్నారు. ఆరు నెలల్లో నూతన రాజధాని నిర్ణయించుకోవాలని ఆ కమిటీ సూచించిందని పేర్కొన్నారు. సెక్షన్ 94(3) ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మా ణానికి పూర్తిగా సహకరించాలని పేర్కొన్నారు. అందులో హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం గురించి స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. అదే చట్టంలో రాజధాని నిర్మాణం కోసం అవసరమైతే అటవీ భూములను కూడా " డీ నోటిఫై" చేసి రాజధాని ఏర్పాటు చేసుకో వచ్చని చెప్పినట్లు గుర్తు చేశారు. తల లేనిదే మనిషి లేడు.. రాజధాని లేనిదే రాష్ట్రం లేదని జగన్ గ్రహించాలని సూచించారు. అమరావతిపై ఆయనకు అంత ద్వేషం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. జగన్ కావాలనే కుల, మత,



ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు.

**అమరావతి 175 నియోజకవర్గాల అభివృద్ధి**

రాజధాని అమరావతి " సెల్ఫ్ ఫైనాన్సింగ్ రాజధాని " రైతులు ఇచ్చిన భూములే రాజధాని నిర్మాణానికి పెట్టుబడులని తెలిపారు. రాష్ట్రమంతా వదిలి అమరావతికి మాత్రమే రూ.3 లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారనే జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగన్ కావాలనే మిగతా జిల్లాల ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తు న్నారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధితో రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు కల్ప తరువుగా మారుతుందని వ్యాఖ్యానించారు. రేపటి రాష్ట్ర ప్రగతికి కామ ధేనువుగా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు, లోకేష్ నిరంతరం శ్రమిస్తు న్నారని గుర్తు చేశారు. రాజధాని అంశం గురించి వైసీపీ పార్టీలో ఉన్న బుగ్గనా, అంబటి రాంబాబు లాంటి ఉన్నత చదువులు చది విన వాళ్లు ముందుకు వచ్చి మాట్లాడాలని సూచించారు. జగన్ భారత రాజ్యాంగంపై పూర్తిగా చదివి అవగాహన చేసుకుని మాట్లాడని సూచించారు. రాజ్యాంగంలో రాజధాని ప్రస్తావన లేదనడం జగన్ అమాయకత్వాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలో పొందుపరచని అంశాలు, పార్ల మెంట్ పరిధిలోకి వస్తాయని జగన్ తెలుసుకోవాలని సూచించారు. జగన్ విధానాలు పిచ్చి తుగ్లక్ మాదిరి ఉన్నాయని ఆక్షేపించారు.

**నాగరికతలు ఎక్కడ వెలిశాయో జగన్ తెలుసుకోవాలి**

అమరావతి కృష్ణా నది తీరాన్నా నిర్మిస్తున్నారని అంటున్న జగన్.. ప్రపంచ నాగరికతలు ఎక్కడ వెలిశాయో తెలుసుకోవాలని హితవు పలికారు. ఇవాళ దేశ రాజధాని ఢిల్లీ-యమునా, కోల్ కత్తా-హుగ్లీ, పాట్న- గంగా, హైదరాబాద్ మూసి నది ఒడ్డునే నిర్మించారనే వాస్తవం తెలుసుకోవాలన్నారు. అలానే లండన్ లాంటి ప్రఖ్యాత నగరాలు కూడా నది తీరాన్నే అభివృద్ధి చెందినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి జగన్ ఆయన బృందం రాచ పుండు మాదిరిగా తయారయ్యారని విమర్శించారు.

**అమరావతి రైతులపై దాడులు మరిచిపోలేదు**

అమరావతి ఉద్యమంలో గర్భిణిని పొత్తి కడుపులో ఎగిరి బూటు కాళ్లతో తన్నించిన నీచ చరిత్ర వైసీపీ పార్టీదని మండిప డ్డారు. అలాంటి పార్టీకి రాష్ట్ర ప్రజలు ఓటు వేసి కొరివితో కోరి తల గోక్కుంటారా అని వ్యాఖ్యానించారు. జగన్ అధికారంలోకి వస్తాననడం కల అని.. ఈ సారి వచ్చిన ఆ 11 సీట్లు కాస్తా సున్నా సీట్లకు పడిపోవడం ఖాయమని జోస్యం చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలో అమరావతి చట్ట బద్ధ హోదా వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రులు గర్వించే రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అమరావతికి వ్యతిరేకంగా 2015లోనే సుప్రీంకోర్టుకు వెళ్లి మొట్టికాయలు తిన్న జగన్.. మరలా ఇప్పుడు అమరావతిపై కోర్టుకు వెళ్తే.. మళ్లీ జగన్‌కు మొట్టి కాయలే మిగులుతాయని దుయ్యబట్టారు. అమరావతి సెల్ఫ్ ఫైనా న్స్ రాజధాని అని తెలిసిన తరువాత, బ్యాంక్ గ్యారెంటీ కేంద్రం ఇస్తుండగా.. జగన్ ప్రపంచ బ్యాంక్‌కు తప్పుడు ఉత్తరాలు రాయ డం ఇకనైనా మానుకోవాలని హితవుపలికారు. ఒక్కసారి జగన్ అతని బృందం అమరావతి రాజధానిలో జరుగుతున్న వివిధ పను లు సందడి వచ్చి చూడాలి.. పనుల తీరు చూసిన తరువాత జగన్ వ్యాఖ్యానిస్తే మంచిదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా రప్పా రప్పా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వీధి రౌడీ మాదిరి జగన్ కాంట్రాక్టరులను బెదిరిస్తున్నారని విమర్శించారు. పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలలు నిర్మిస్తే ఏ యాక్ట్ ప్రకారం కాంట్రాక్టరులను జైలకు పంపిస్తాడో చెప్పాలన్నారు. జగన్ బెదిరింపులకు భయపడే స్థితిలో ఎవరూ లేరని హితవుపలికారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో నివాళి



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, పార్టీ నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా వివేకానం దుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి దిక్సూచి వంటివని పేర్కొన్నారు. "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అన్న వివేకానందుడి నినాదం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, యువత తమ శక్తిని దేశాభివృద్ధికి మళ్లించాలని ఆయన పిలుపునిచ్చారు. చికాగోలో జరిగిన సర్వ మత సమ్మేళనంలో భారతీయ సంస్కృతి, హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత వివేకానందు డిదేనని కొనియాడారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, వివేకానందుడు ఆశించినట్లుగా క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.

చైతన్యరథం

# నాలుగు గిన్నిస్ రికార్డులు దైవ సంకల్పమే

### రహదారుల నిర్మాణంలో సరికొత్త అధ్యాయం: ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



పుట్టపర్తి(చైతన్యరథం): రహదారుల నిర్మాణంలో నాలుగు గిన్నిస్ రికార్డులకు వేదికగా పుట్టపర్తి నిలవడం గర్వకారణమని ఆర్ అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. దేశ రహదారుల రంగాన్ని సరికొత్త దిశలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రాణం పోస్తున్నారు. రాష్ట్రంపై గడ్కరీ చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు రాష్ట్రం తరపున కృతజ్ఞతలు తెలిపారు. సత్యసాయి కొలువైన పుట్టపర్తిలో శత జయంతోత్సవాల వేళ.. గిన్నిస్ రికార్డులు సాధించడం నిజంగా దైవ సంకల్పమే. రహదారి నిర్మాణంలో ఏక కాలంలో 4 గిన్నిస్ రికార్డులు సాధించే ప్రయత్నాలకు రాజపథ్ ఇన్‌ఫ్రా కాన్ సంస్థ శ్రీకారం చుట్టడం, ఇందుకు పుట్టపర్తి, ఆంధ్రప్రదేశ్ వేదిక కావడం గర్వకారణం. బెంగళూరు – విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో 7 రోజుల్లో 52కి.మీ రహదారి నిర్మాణం చేపట్టి రికార్డు సృష్టిం చడం అసాధారణ విషయం. కేవలం రికార్డుల కోసం కాదు, రోడ్ల నిర్మాణంలో దేశ ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన క్షణమిది. ఈ హైవే పూర్తయితే బెంగళూరు– విజయవాడ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. రాష్ట్రంలో పరిశ్రమలకు, లాజిస్టిక్స్‌కు ఊతం లభిస్తుంది. వినూత్న విధానాలు, కొత్త ఆవిష్కరణలకు, టెక్నాలజీతో రహదారుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రోత్సహిస్తారని స్పష్టం చేశారు.

# మనమిత్ర, ఆన్‌లైన్‌లోనే సేవలు

- అవేర్‌ను అన్ని శాఖలు వినియోగించుకోవాలి
- ఏప్రిల్ కల్లా ఏఐ ఆధారిత యూస్ కేసెస్ సిద్ధం
- ఐటీ, ఆర్టీజీ శాఖల కార్యదర్శి కాటంనేని భాస్కర్

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వంలోని ప్రతి శాఖ ప్రజలకు అందించే అన్ని సేవలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లోనూ, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌లోనే అందించాలని ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యద ర్శులతో జరిగిన సదస్సులో ఆయన డేటా డ్రైవన్ గవర్నెన్స్, ఆర్టీ జీఎస్ కార్యకలాపాల గురించి వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ ఎలాంటి అంతరా యం లేకుండా అందించాలనేది ముఖ్యమంత్రి ఆశయమని, దానికి అనుగుణంగా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని శాఖలు మాన్యువల్‌గా సేవలందిస్తున్నాయని, ఇకపైన ప్రజలకు ప్రభుత్వ శాఖలు అందించే సేవలన్నీ కూడా ఆన్‌లైన్, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మాత్రమే అందించా లని కోరారు. ఈ దిశగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసు కోవాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగిత పెరిగేలా క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని కోరారు. డేటా అనుసంధానం ప్రక్రియ పూర్తైందని, దీని ద్వారా ఆయా శాఖలకు ఉపయోగపడేలా యూస్ కేసెస్ సిద్ధం చేస్తున్నామని..ఏప్రిల్ నెలాఖరుకు ఈ యూస్ కేసెస్ అందుబాటులోకి తెస్తామన్నారు.




ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారి తంగా ఉపయోగపడే 98 యూస్ కేసెస్‌ను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా శాఖలు తాము మరింత సులభంగా సరళతరంగా సేవలించడానికి వీలుగా ఎలాంటి యూస్ కేసెస్ కావాలని కోరుకుంటున్నారో తమకు తెలియజేయాలని ఇప్పటికే కోరామని తెలిపారు. ఆయా శాఖలు ఆ దిశగా తమ అవసరాలను తెలియజేస్తే ఇప్పుడు సిద్ధం చేస్తున్న యూస్ కేసెస్‌తో పాటు శాఖలు కోరిన విధంగా కూడా యూస్ కేసెస్ సిద్ధం చేసి ఇస్తామని తెలిపారు. రియల్ టైమ్‌లో వాతావరణం గురించి తెలుసు కోవ డమే కాకుండా బహుళ ప్రయోజనాలుండేలా ఆర్టీజీఎస్ అవేర్ విభాగం పనిచేస్తోందని తెలిపారు. అవేర్‌ను అన్ని శాఖలు సమర్థ వంతంగా వినియోగించుకోవాలని కోరారు. అవేర్ ద్వారా విస్తృత ప్రయోజనాలు కలిగేలా 50 వరకు యూస్ కేసెస్ సిద్ధం చేస్తున్నా మని చెప్పారు. ఏ శాఖ అయినా ఈ విభాగాన్ని తమ అవసరాలకు తగ్గట్టు ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

## మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ మృతి



అరసవల్లి(చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాకు చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ (78) సోమవారం సాయంత్రం కన్నుమూశారు. అరసవల్లిలోని తన నివాసంలో బాత్‌రూమ్‌లో కాలు జారి పడిపోవడంతో ఆయనకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ఆయన్ని హుటా హుటిన శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. గుండ కుటుంబం శ్రీకాకుళం రాజకీయాల్లో సుపరిచితుడు. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గుండ అప్పల సూర్యనారాయణ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో టీడీపీ తరపున విజయం సాధించారు. ఎన్టీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా పని చేసిన ఆయన.. టీడీపీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్నారు. ఆయన భార్య గుండ లక్ష్మీదేవి 2014లో శ్రీకాకు ళం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన మృతదేహాన్ని అరసవ ల్లిలోని ఆయన నివాసానికి భౌతికకాయాన్ని తరలించనున్నారు. టీడీపీ నాయకత్వం, శ్రీకాకుళం జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు సీనియర్ రాజకీయ నేత మృతికి సంతాపం తెలుపుతున్నారు.

## ఏపీ ప్రభుత్వం సంక్రాంతి కానుక

- ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు
- రూ.2,653 కోట్ల నిధుల విడుదల

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఏపీ సర్కార్ సంక్రాంతి కానుక ఇచ్చింది. డీఏ, వివిధ రకాల పెండింగ్ బిల్లులను ఆర్థిక శాఖ క్లియర్ చేసింది. డీఏ, డీఆర్ ఎరియర్స్, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు రూ. 2,653 కోట్ల నిధులు విడుదల చేసింది. పెండింగ్లో ఉన్న డీఏ, డీఆర్ ఎరియర్స్ కోసం రూ.1,100 కోట్లు, పోలీసులకు ఇవ్వాల్సి న సరెండర్ లీవులకు రూ.110 కోట్లు, ఈఏపీ, నాబార్డ్, సాస్కి, సీఆర్ఎస్ఐఎఫ్ పనులకు రూ.1,243 కోట్లు మంజూరు చేసింది. దీంతో మొత్తం 5.7 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

## ఆత్రేయపురంలో సంక్రాంతి సంబరాలు.. ఉత్సాహంగా పడవల పోటీలు



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సంక్రాంతి సంబరాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మూడురోజుల పాటు 'సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ' పేరిట వివిధ పోటీలకు శ్రీకారం చుట్టింది. తొలిరోజు ఈత, రంగవల్లుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ జరిగాయి. రెండో రోజు డ్రాగన్ పడవల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అధికారులు ప్రారంభించారు. పలు రాష్ట్రాల నుంచి సుమారు 250 మంది వచ్చారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో ఆత్రేయపురంలో సందడి వాతావరణం నెలకొంది.

# అటవీ ఉత్పత్తులకు మద్దతు ధర పెంపు

- గిరిజన రైతులకు న్యాయం
- కొండచీపుర్ల కొనుగోలుకు జీసీసీ చర్యలు

శ్రీకాకుళం(చైతన్యరథం): గిరిజనుల అటవీ ఉత్పత్తులకు ధర లు పెంచాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు జీసీసీ ఇటీవల నూతన ధరల జాబితాను కార్యాలయాల వద్ద ప్రదర్శించింది. ఈ మేరకు గతంలో పిక్కతో ఉన్న కిలో చింతపం డు ధర రూ.32.40 ఉండగా.. నేడు రూ.36కు కొనుగోలు చేస్తున్నారు. కిలో నల్లజీడి పిక్కల ధర గతంలో రూ.18 ఉండగా .. ప్రస్తుతం రూ.35 వరకు పెంచారు. కిలో రూ.30 ఉన్న కుం కుడుకాయల ధరను రూ.35కు పెంచారు. కిలో తానికాయల ధర రూ.15 నుంచి రూ.18 వరకు పెంచారు. ఎండు ఉసిరికిపప్పును గతంలో రూ.80కి కొనుగోలు చేయగా నేడు వాటి ధర రూ.90 వరకు పెంచారు. కిలో ముషిడిపిక్కల ధర గతంలో రూ.90 ఉండగా నేడు రూ.100 వరకు కొనుగోలు చేస్తున్నారు. కాగు పప్పు, విప్పపప్పు,



చింతపిక్కలు, కరక్కాయలు తదితర అటవీ ఉత్పత్తుల ధరల్లో ఎటువంటి మార్పులు లేవు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు అధికలాభాన్ని చేకూర్చే పంటల్లో ప్రధానమైనది కొండచీపుర్లు. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని సుమారు 3వేల ఎకరాల్లో గిరిజన రైతులు వాటిని సాగుచేస్తున్నారు. అయితే దీని ధరను మాత్రం జీసీసీ పెంచలేదు. దీనిపై గిరిజన రైతులు ఆవేదన చెందుతున్నారు.

### కొండచీపుర్లకు అడ్వాన్స్ టెండర్ విధానం

గిరిజన రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం నూతన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఐటీడీఏ కేంద్రంగా కొండచీపుర్లకు అడ్వాన్స్ టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా నెలకు 50 వేల కొండచీపుర్లను గిరిజన రైతుల నుంచి జీసీసీ కొనుగోలు చేసి వాటిని విక్రయించేందుకు చర్యలు చేపడుతోంది. ఈనెల 9న ఐటీడీఏలో అడ్వాన్స్ టెండర్ల ప్రక్రియను నిర్వహిం చారు. ఐదు నెలల పాటు నెలకు 50 వేల కొండచీపుర్లను గ్రేడ్ 1 రకం రూ.45, గ్రేడ్ 2రకం రూ.35, గ్రేడ్ 3 రకం రూ.30 చొప్పున గిరిజన రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ఇప్పటికే కార్యచరణ సిద్ధం చేశారు. దీనిపై సీతంపేట జీసీసీ బీఎం కృష్ణారా వు మాట్లాడుతూ ఇటీవల కాలంలో గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులకు మద్దతు ధర పెంచాం. కొండచీపుర్ల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నప్పటికీ మార్కెట్‌లో డిమాండ్ తక్కువగా ఉంది. గిరిజన రైతులకు ఇబ్బందులు కలగకుండా అడ్వాన్స్ టెండర్లు నిర్వహించాం. కొండచీపుర్లను గిరిజన రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# లేపాక్షి షోరూమ్‌లలో డిస్కౌంట్ అమ్మకాలు

- కళాకారుల ఉపాధి పెంపే లక్ష్యంగా చర్యలు
- 10, 20, 30 శాతంతో కళారూపాల అమ్మకాలు
- ఆన్‌లైన్‌లో వ్యాపారానికి వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలి
- ఆకట్టుకునేలా లేపాక్షి షోరూమ్‌ల మరమ్మతులు
- బీసీ సంక్షేమ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత




అమరావతి (చైతన్యరథం): వివిధ ప్రాంతాలకు చెందిన కళా రూపాలకు మార్కెట్ కల్పించడంతో పాటు కళాకారులకు ఆర్థిక భరోసా లభించేలా లేపాక్షి షో రూమ్‌లలో 30 శాతం వరకూ డిస్కౌంట్ అమ్మకాలు ప్రారంభించినట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆయా కళారూపాలను 10, 20, 30శాతం డిస్కౌంట్లతో అమ్మకాలు చేస్తున్నామన్నారు. సంక్రాంతి పండగ దృష్ట్యా డిస్కౌంట్ అమ్మకాలు ప్రారంభించామన్నారు. దీనివల్ల కళారూపాలను తక్కువ ధరలకే లభించడంతో పాటు అదే సమయంలో అమ్మకాలు పెరగడం వల్ల కళాకారులకు ఉపాధి పెరిగే అవకాశముందని తెలిపారు. రాష్ట్రంలో మూడు లేపాక్షి షోరూమ్ లను వినియోగదారులకు ఆకట్టుకునేలా అభివృద్ధి చేయనున్నా మని, ఇందుకోసం ఒక్కో షోరూమ్‌నకు రూ.15 లక్షల వరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ కామర్స్‌లోనూ కళారూపాలను అందు బాటులో ఉంచాలని, ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో లేపాక్షి అధికారులతో మంత్రి సవిత సోమవారం సమీక్షించారు. సంక్రాంతి పండగను దృష్టిలో పెట్టుకుని కళారూపాల అమ్మకాలు పెరిగేలా చర్యలు తీసుకోవాల న్నారు. ఆయా కళారూపాలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టు కుని 10, 20 30 శాతంతో డిస్కౌంట్ అమ్మకాలు ఏ మేరకు జరుగుతున్నాయో మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. లేపాక్షి షో రూమ్‌లలో ఈ నెలాఖరు వరకూ జరిగే డిస్కౌంట్ అమ్మకాలపై మీడియా, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

### విడతల వారీగా షోరూమ్‌ల అభివృద్ధి

రాష్ట్రంతో పాటు దేశంలో ఇతర ప్రాంతాల్లో 19 లేపాక్షి షో రూమ్‌లు ఉన్నట్లు ఆ సంస్థ ఎండీ విశ్వ తెలిపారు. వాటిలో 16 షో రూమ్‌లు ఏపీలోనే ఉన్నాయన్నారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ ప్రస్తుత తరం ఆలోచనలు, అభిరుచులకు అనుగుణంగా లేపాక్షి షో రూమ్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చిందన్నారు. వినియోగదారులను ఆకట్టుకునేలా ఆ నిర్మాణాలు ఉండాలన్నారు. మొదటి విడతలో విశాఖపట్నం, అనంతపురం, కడప లేపాక్షి షో రూమ్‌లను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఒక్కో షో రూమ్‌కు రూ.15 లక్షల చొప్పున వెచ్చిస్తోందన్నారు. ఇప్పటికే చేపట్టిన ఢిల్లీలో ఉన్న లేపాక్షి షో రూమ్ అభివృద్ధి పనులు గురించి మంత్రి వాకబు చేశారు. మిగి లిన 15 షో రూమ్‌లను విడతల వారీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

### ఆన్‌లైన్‌లో కళారూపాల అమ్మకాలు

చేనేత వస్త్రాలను ఈ కామర్స్‌లో విక్రయించినట్లు లేపాక్షి కళారూపాలను ఆన్‌లైన్‌లో లభించేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. మారుతున్న పరిస్థితులతో వినియోగదారులు షాపులకు వచ్చి కొనుగోలు చేయడానికి వెనుకాడుతున్నారన్నారు. నిత్యావస రాలు, వస్త్రాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం ఆన్‌లైన్ లోనే కొనుగోలు చేస్తున్నారన్నారు. వినియోగదారుల్లో వచ్చిన మార్పులకు అనుగుణంగా వివిధ ప్రాంతాలకు చెందిన కళా రూపాలను ఆన్‌లైన్‌లో విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో రీ-సర్వేలో అక్రమాలు

- అసలు భూమికంటే తక్కువగా నమోదు
- భూమి ఆన్‌లైన్‌కు వీఆర్వో లంచం డిమాండ్
- ప్రజావినతుల్లో బాధితుల గోడు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించారు. కర్నూలు జిల్లా నందవరం మండలం కనకవీడుపేట గ్రామానికి చెందిన చిన్న బడేసాహేబ్ తన సమస్యను వివరిస్తూ తమ గ్రామంలో తమ కుటుంబం గత 53 ఏళ్లుగా ప్రభుత్వ అనుభవంలో ఉన్న భూమిని సాగు చేస్తున్నాం. సర్వే నెం.415, 558లలో మొత్తం ఎకరాలు 2--20 సెంట్లు భూమిని సాగు చేస్తూ తమ స్వాధీనంలో ఉంది. అయితే జగనన్న రీసర్వే పేరుతో సర్వే నెం. 415లోని ఎ.0--35 సెంట్లు భూమిని తమకు ఎటువంటి నోటీసులు లేదా సమాచారం ఇవ్వకుండా అక్రమంగా ఆన్‌లైన్‌లో ఇతరుల పేరున నమోదు చేశారు. రీ-సర్వే సందర్భంగా కొందరికి పట్టాలు మంజూరు చేసి నప్పటికీ, భూమిని దశాబ్దాలుగా సాగు చేస్తున్న తమకు మాత్రం పట్టా ఇవ్వలేదు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి ఆన్‌లైన్ చేయాలంటే వేధిస్తున్నారు

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మీ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తండ్రి కట్నంగా ఇచ్చిన 0.60 సెంట్ల వ్యవసాయ భూమిని పసుపు-కుంకుమ కట్నంగా స్వీకరించాను. ఆ భూమిని తరువాత తమ కూతురికి కట్నంగా ఇచ్చాను. సదరు భూమి నల్లజర్ల మండలం, అయ్యవరం గ్రామ పరిధిలో ఉంది. తమ కూతురు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో అత్యవసర అవసరాల నిమిత్తం ఆ భూమిని అమ్మకానికి పెట్టాము. అందుకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆన్‌లైన్ మార్పి డి ప్రక్రియ కోసం సంబంధిత వీఆర్వో కాకి జ్యోతిని సంప్రదిం చాం. ఆన్‌లైన్ చేయాలంటే రూ.20,000 లంచం ఇవ్వా లని డిమాండ్ చేసింది. ముందుగా రూ.10,000 ఇచ్చాం, మిగిలిన డబ్బులు ఆన్‌లైన్ అయిన తర్వాత ఇస్తామని చెప్పగానే "మిగిలిన డబ్బులు ఇవ్వకపోతే ఆన్‌లైన్ చేయను అని బెదిరిస్తు న్నారు. మూడేళ్లుగా దరఖాస్తును కావాలనే పెండింగ్‌లో ఉంచి మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### రీ సర్వేలో అక్రమాలు

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో రీ-సర్వే నిర్వహించిన అనంతరం తమ కు చెందిన భూమి విస్తీర్ణాన్ని అసలు భూమి కంటే 23 సెంట్లు తక్కువగా పాసు పుస్తకంలో నమోదు చేశారు. అయితే తమ పాత పట్టాలు, అడంగల్, పహాణీ తదితర రెవెన్యూ రికార్డులు అన్నీ సక్రమంగా ఉన్నాయి. అలాగే తాము నిరంతరం భూమి స్వాధీనంలో ఉండి సాగు చేసుకుంటున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### ఆన్‌లైన్ రికార్డులలో లోపాలు

కర్నూలుకు చెందిన జ్యోతిర్మయి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. కల్లూరు గ్రామ పరిధిలోని సర్వే నెం.691-దీలో విస్తీర్ణం ఎకరాలు 1.58 సెంట్లు భూమి తమ పూర్వీకుల నుండి వారసత్వంగా సంక్రమించింది. ఈ భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల ప్రకారం ఖాతా నెం. 419, అడంగల్, పహా ణీ, ఆన్‌లైన్ రికార్డులలో నేటి వరకు తమ పేర్లు కొనసాగు తున్నాయి. అయితే ఆర్.ఎస్.ఆర్ రికార్డుల ప్రకారం 22-A(1)(C) కింద దేవాదాయ శాఖకు చెందిన ప్రొహిబిటెడ్ ఆస్తులుగా) ఈ సర్వే నెంబరు అక్రమంగా నమోదు చేయబ డ్డాయి. స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ కార్యాల యంలో 22ఏ(1)(సీ) కింద అక్రమంగా నమోదు చేయ డం వల్ల తమ స్వంత భూమిపై హక్కులు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమి రీసర్వేలో పొరపాటు

కృష్ణా జిల్లా గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..మెట్లపల్లి గ్రామంలో సర్వే నెం. 169/3 లో తమకు పూర్వార్జితంగా వచ్చిన య.0.39 సెంట్ల భూమి రీ-సర్వే ప్రక్రి యలో జరిగిన పొరపాటు కారణంగా వేరొకరికి అక్రమంగా పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేశారు. ఈ భూమి తమ తాతగారైన పోతునూరి వీరేసు గారు, భార్య చెంచమ్మ గారి స్వంత ఆస్తి. వారి మరణానంతరం తమ తల్లి బన్నా రావూరి వెంకట సుబ్బమ్మ, తమ పినతల్లిగారి కూతురు బత్తుల సీతమ్మ గారు 29-07-2004న కుటుంబ ఒప్పంద పత్రం రాసుకు న్నారు. సదరు పారీకత్తు ఆధారంగా అప్పట్లోనే తమ అమ్మ, సీతమ్మకు పట్టాదారు పాస్ పుస్తకాలు చట్టబద్ధంగా మంజూరు చేయబడ్డాయి. భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### ఇతరుల పేర్లపై భూమి

కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఇందుపల్లి గ్రామానికి చెందిన రామారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ హక్కులో ఉన్న 555/4 సర్వే నెంబర్ భూమిని తమకు చట్ట బద్ధంగా ఇప్పించవలసి ఉండగా, అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల 585/4 సర్వే నెంబర్ గల భూమిని అక్రమంగా వేరొకరికి నమోదు చేయడం జరిగింది. తమ వద్ద చట్టబద్ధమైన ఆధారాలు ఉన్నప్పటికీ తప్పుడు రికార్డుల ద్వారా ఇతరుల పేర్లపై భూమి నమోదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# సామాజిక సంక్షేమ బోర్డు క్యాలెండర్ ఆవిష్కరణ

### పాల్గొన్న మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి

అమరావతి (చైతన్యరథం): పేద, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో సామాజిక సంక్షేమ బోర్డు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలోని బలహీన వర్గాలకు పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా ముస్తాబు కార్యక్రమం ద్వారా హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా అన్ని హాస్టళ్లలో వసతుల మెరుగుకు కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో సామాజిక బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో 14 మంది ఐఏఎస్‌ల బదిలీ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. ఈ బదిలీల్లో పలు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి.

### బదిలీలు, నియామకాలు ఇలా..

*- పౌర సరఫరాల డైరెక్టర్‌గా శ్రీవాస్ నుపుర్ అజయ్‌కుమార్*
*-గిరిజన కోఆపరేటివ్ ఎండీ కల్పనకుమారి బదిలీ*
*-ప్రకాశం జేసీగా కల్పన కుమారి నియామకం*
*-విశాఖపట్నం జేసీ కతవాటె మయూర్ అశోక్ బదిలీ*
*- గుంటూరు కమిషనర్‌గా కతవాటె మయూర్ అశోక్*
*-తిరుపతి జేసీ, తుడా వైఎస్ చైర్మన్‌గా ఆర్.గోవిందరావు*
*- కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ బదిలీ*
*- కడప జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా నియామకం*
*- అనంతపురం జేసీ శివ్‌నారాయణ శర్మ బదిలీ*
*- అన్నమయ్య జిల్లా జేసీగా శివ్‌నారాయణ్‌శర్మ*
*- అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణుచరణ్*
*- ఎపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ*
*- అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు సూర్యతేజ*
*- చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్*
*- వైద్యారోగ్య డిప్యూటీ సెక్రటరీ శోభిక బదిలీ*
*- గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగా శోభిక*
*- చిత్తూరు జిల్లా జేసీ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ*
*- విశాఖపట్నం జేసీగా గొబ్బిళ్ళ విద్యాధరి*
*- తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ*
*- పల్నాడు జిల్లా జేసీగా వి.సంజనా సింహ*

# భక్తుల మనోభావాలపై జగన్ దండయాత్ర

**గతంలో గోబెల్స్ ప్రచారం గురించి విన్నాం**
**ఇప్పుడు అబద్ధాలతో జగన్ బెల్స్ చూస్తున్నాం**
**అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా విషప్రచారం**
**శ్రీవారిని కించపరిచిన భూమన..**
**నేడు నామాలు పెట్టుకుని మొసలికన్నీరు**
**ఆధ్యాత్మిక పర్యాటకం దెబ్బతీయాలని వైసీపీ కంకణం**
**కూటమి పాలనలో ప్రజల సంతృప్తే లక్ష్యం**
**సమాచార శాఖ, మంత్రి కొలుసు పార్థసారథి**

మంగళగిరి(చైతన్యరథం): భక్తుల మనోభావాలను కించపరుస్తూ జగన్ దండయాత్ర చేస్తున్నారని సమాచార శాఖ, మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయ కత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న వ్యవస్థలను బాగు చేసే పనిలో ప్రభుత్వం నిమగ్నమైందని తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సంతృప్తే లక్ష్యంగా ఈ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర గ్రోత్ రేట్ (జీఎస్‌డీపీ)తలసరి ఆదాయం పెంచడంపై ముఖ్య మంత్రి నిరంతరం మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ఉన్నతా ధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీ యాత్రకు వెళ్లినట్లు, "దెయ్యాలు వేదాలు వల్లించినట్లు" వైకాపా నాయకుల మాటలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. వారు చెప్పే అబద్ధాలు చూస్తుంటే ఆ సామెతలు కూడా తలదించుకోవాల్సి వస్తుందన్నారు. అబద్ధాలను ప్రచారం చేయ డంలో గతంలో 'గోబెల్స' పేరు ఉండేదని, కానీ జగన్ టీమ్ తీరు చూస్తుంటే ఇప్పుడు 'జగన్ బెల్స్' అని పిలవాల్సి వస్తుందని విమ ర్శించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, అసెంబ్లీకి వచ్చి సమస్యల మీద పోరాడాల్సింది పోయి..కేవలం బురద చల్లడానికే ప్రయ త్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని, ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని జగన్ అండ్ కో



విషం చిమ్ము తోందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

### మద్యం సీసాలతో పెద్ద కుట్ర

తిరుమల పుణ్యక్షేత్రం కోట్లాది మంది హిందువుల నమ్మ కానికి నిలువుటద్దం. అటువంటి పవిత్ర స్థలంపై వైకాపా నాయకులు అవాస్తవాలతో కుట్రలు చేస్తున్నారు. ఈ ఏడాది టీటీడీ బోర్డు వైకుంఠ ఏకాదశి దర్శనాలను చాలా పద్ధతిగా, నిబంధనల ప్రకారం నిర్వహించింది. గతంలో వైకాపా నేతలు అక్కడ తమ పెత్తనం చెలాయించేవారని, ఇప్పుడు అది సాగక పోవడంతో ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తిరుమలలో మద్యం సీసాలు దొరికాయని చేసిన ప్రచారం వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. కింద తిరుపతిలో ఖాళీ మద్యం సీసాలు కొని, వాటిని కొండపైకి తీసుకెళ్లి పెట్టి అపవిత్రం జరి గిందని నమ్మించే ప్రయత్నం చేశారని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఈ కుట్ర బయటపడింది. ఈ పనికి పాల్పడిన వారు పోలీసులకు చిక్కారని, వారు సాక్షి పత్రిక విలేకరులు లేదా భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులని తిరుపతిలో చర్చ జరు గుతోందని అన్నారు. పైన ఉన్నది కేవలం నల్లరాయి మాత్రమే అని గతంలో స్వామివారిని కించపరిచిన భూమన..ఈరోజు ఒళ్లంతా నామాలు పెట్టుకుని హిందువునని చెప్పుకోవడం విడ్డూ రంగా ఉందని ఎద్దేవా చేశారు. పట్టుబడిన వారు మీ మనుషులు కాదా అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి 'టూరిజం' (పర్యాటకం) ఒక గొప్ప వనరు ..అందులోనూ ఆధ్యాత్మిక పర్యాటకం ఎంతో కీలకం..ఈ రంగాన్ని అభివృద్ధి చేసి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిం చాలని కూటమి ప్రభుత్వం చూస్తుంటే వైకాపా మాత్రం దేవుళ్ల మీద కూడా విష ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తోందని మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వాడిన నెయ్యిలో కనీసం 20% కూడా స్వచ్ఛత లేదని, కేవలం ముడుపుల కోసమే తక్కువ నాణ్యత గల సంస్థల నుంచి నెయ్యి కొన్నారని ఆరోపించారు. పామాయిల్, జంతువుల కొవ్వు కలిసిందన్న వార్తలపై ఎంక్వైరీ జరుగుతోందని, త్వరలోనే నిజాలు బయటకు వస్తాయని చెప్పారు.

### విషం చిమ్మడం మానుకోవాలి

గత ప్రభుత్వం తిరుపతి లాంటి పవిత్ర స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ముంతాజ్ హోటల్ కు అనుమతి ఇస్తే, కూటమి ప్రభుత్వం రాగానే దాన్ని రద్దు చేసి హిందువుల సెంటిమెంట్‌ను కాపాడిందని తెలిపారు. ఎక్కడో పాత ఫొటోలు తెచ్చి తిరుమల గోశాలలో ఆవులు చనిపోయా యని తప్పుడు ప్రచారం చేశారు. చంద్రగిరి టోల్ గేట్ దగ్గర ఉన్న బారికేడ్లను చూపిస్తూ తిరుమలలో ఏదో కొత్తగా పెట్టారని అబద్ధాలు చెప్పారు. భక్తులు సహజ కారణాలతో మరణిస్తే, అది తొక్కిసలాట వల్ల జరిగిందని తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారు. స్వామివారి పరకామణిలో దొంగతనం జరిగితే దోషులను శిక్షించకుండా 'సెటిల్‌మెంట్ చేసి కేసును నీరుగార్చారని మండి పడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో లక్ష్యాలతో ముందుకు వెళ్తుంటే ప్రజల దృష్టిని మళ్లించడానికి వైకాపా కుట్రలు చేస్తోంది..అభివృద్ధికి సహకరించకపోయినా పర్వాలేదు..నోరు మూసుకుని ఉండండి.. రాష్ట్రం మీద విషం చిమ్మకండి" అని ఘాటుగా హెచ్చరించారు. గోవిందరాజస్వామి ఆలయంలో బంగారు పూతకు సంబంధించిన కిలోల కొద్దీ బంగారాన్ని దోచేశారని ఆరోపించారు. చివరికి వీఐపీలకు కప్పే శాలువాల కొనుగోలులో కూడా అవినీతి చేశారంటే డబ్బు కోసం వైకాపా నాయకులు ఎంత కక్కుర్తిగా దిగజారిపోయారో ప్రజలు గమనించాలని కోరారు. గత ఐదేళ్లలో జరిగిన దోపి డీలను కప్పిపుచ్చుకోవడానికే వైకాపా ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేస్తోందని ప్రజలు వాస్తవాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.



## సూర్యనారాయణకు అశ్రునివాళి

శ్రీకాకుళం(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అకాల మరణం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి కింజ రాపు అచ్చె న్నాయుడు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. వారి కుటుంబసభ్యులను పరామ ర్శించి ధైర్యం చెప్పారు.









## గండికోట ఉత్సవాల వైభవం

కడప జిల్లా గండికోట ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జనవరి 11 నుంచి 13 వరకు జరిగే ఉత్సవాలు గండికోట చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని అద్భుతంగా ప్రతిబింబించింది. తొలిరోజు పురాతన రాచరిక సంస్కృతిని గుర్తుచేసే రాజకీయ వేషధారణలు, సంప్రదాయ కళారూపాలు, జానపద నృత్యాలు, రంగురంగుల ఆకర్షణలతో శోభాయాత్ర అద్భుతంగా సాగింది. మూడు రోజుల ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, లైవ్ కాన్సర్ట్‌లు (మంగ్లి, రామ్ మిరియాల, డ్రమ్స్ శివమణి వంటి ప్రముఖుల ప్రదర్శనలు), డ్రోన్ షో, ఫైర్ క్రాకర్స్, హెలికాప్టర్ రైడ్స్, పారాగ్లైడింగ్, బోటింగ్, ట్రెక్కింగ్ వంటి అడ్వెంచర్ యాక్టివిటీలు ఉంటాయి.



## హనుమగిరి వద్ద చిన్న పిల్లల పార్క్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని హనుమగిరి వద్ద సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన చిన్న పిల్లల పార్క్‌ను ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఆటస్థలాలు ఎంతో అవసరమని, గ్రామాలు, పట్టణాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని అన్నారు. చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటవిడుపు కల్పించడమే లక్ష్యంగా ఈ పార్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొత్తాడ గౌరిశంకర్, పార్టీ నాయకులు చిన్న, రాజేష్, దొరబాబు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి కూటమి సర్కార్ పెద్దపీట

**•ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): మహిళలు గ్యాస్ వినియోగంపై మంచి అవగాహన కలిగి ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. GPCM సొసైటీ భారత్ గ్యాస్ ఏజెన్సీ -రాజవొమ్మంగి బ్రాంచ్ ఆధ్వర్యంలో డివిజనల్ మేనేజర్ ఎమ్.విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ చేశారు. ముఖ్యఅతిధిగా హాజరైన ఆమెకు గిరిజన సహకార సంస్థ సిబ్బంది ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... కట్టెలు పొయ్యితో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటితో పొగ ద్వారా ఆరోగ్యాలు పాడైపోయే అవకాశాలు ఉన్నందున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ మహిళా గ్యాస్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. దానిలో భాగంగా ఇప్పటి వరకూ గ్యాస్ కనెక్షన్లు పొందని మహిళలను గుర్తించి ఉచితంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత గ్యాస్ పథకం అందించినట్లు తెలిపారు. ఏదైతే హామీలు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిందో అంతకంటే ఎక్కువే పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సంక్రాంతి కానుకగా ఈ పథకంలో మహిళలకు లబ్ది చేకూర్చినట్లు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా అడ్డతీగల సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు 238 మంది లబ్దిదారులకు ఉజ్వల యోజన పథకంలో గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయినట్లు తెలిపారు.

## వివేకానందకు ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): వివేకానంద జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సోమవారం ఆయనకు ఘన నివాళు లర్పించారు. జాతీయ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవస్థ మారాలంటే ముందు నువ్వు మారాలన్న సిద్ధాంతంతో యువతను చైతన్యవంతం చేసిన మహామనిషి వివేకానంద అని కొనియాడారు. రామకృష్ణ మఠం స్థాపించి యువతలో చైతన్యం పెంచడంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల్లో కార్యకలాపాలు ప్రారంభించి భారతదేశానికి ఎనలేని పేరు ప్రఖ్యాతులు సాధించారని కొనియాడారు. ఇప్పటికీ ప్రపంచంలోని అనేక దేశాలు వివేకానంద గొప్పతనాన్ని గుర్తు చేసుకుంటాయని పేర్కొన్నారు. వివేకానంద గొప్పతనాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రతి ఏటా జరుపుతూ ఉంటుందని వెల్లడించారు. వివేకానంద అడుగుజాడల్లో నడుస్తూ సాధ్యమైనంత వరకు సమాజానికి సేవ చేయాలని నేటి యువతకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్మెట్‌పై కొవ్వూరులో అవగాహన ర్యాలీ




కొవ్వూరు (చైతన్యరథం): ప్రమాదాలు జరిగితే కుటుంబాలు రోడ్డున పడతాయని, అందుకే తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 'శిక్షణతో భద్రత- సాంకేతికత ద్వారా పరివర్తన' నినాదంతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కొవ్వూరు బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని, హెల్మెట్లు వినియోగించాలన్నారు. మద్యం తాగి, లైసెన్సులు లేకుండా, సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమని రామకృష్ణ, రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, డీఎస్పీ జి.దేవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ప్రత్యేక రైళ్లు...12 జన్‌సాధారణ్ రైళ్లు



అమరావతి (చైతన్యరథం): సంక్రాంతి పండుగ నేపథ్యంలో రైళ్లల్లో ప్రయాణికుల రద్దీ పెరిగింది. బస్సులు, రైళ్లల్లో సీట్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ వినిపించింది. సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో మరికొన్ని ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చింది. విశాఖపట్నం- విజయవాడ మధ్య 12 జన్‌సాధారణ్ రైళ్లు నడుపుతున్నట్లు ప్రకటించింది. జనవరి 12 నుంచి13, 14వ తేదీ వరకూ.. అలాగే జనవరి 16, 17, 18 తేదీల్లో ఈ జన్‌సాధారణ్ రైళ్లు సేవలు అందిస్తాయి. మరోవైపు ఈ రైళ్లు అన్నీ అన్‌రిజర్వ్‌డ్. విశాఖపట్నం- విజయవాడ జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ రైలు (08567) రైలు ఈ తేదీలలో రోజూ ఉదయం పది గంటలకు విశాఖ రైల్వేస్టేషన్ నుంచి బయలేరుతుంది. సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడ రైల్వేస్టేషన్ చేరుకుంటుంది. ఇక విజయవాడ – విశాఖపట్నం జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ రైలు (08568) ఈ తేదీలలో రోజూ సాయంత్రం 6.30 గంటలకు విజయవాడ నుంచి బయలేరుతుంది. రాత్రి 12.35 గంటలకు విశాఖపట్నం రైల్వేస్టేషన్ చేరుకుంటుంది. ఈ జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దువ్వాడ రైల్వేస్టేషన్, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట రైల్వేస్టేషన్, రాజమండ్రి, నిడదవోలు రైల్వేస్టేషన్, తాడేపల్లిగూడెం, ఏలూరు, గన్నవరం రైల్వేస్టేషన్ల మీదుగా నడుస్తాయని రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## స్వామి వివేకానంద 143 జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి (చైతన్యరథం): నేటి యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయ సాధనం కోసం నిరంతరం యువత కృషి చేయాలని, వారి అడుగుజాడల్లో నడవడం ద్వారా చక్కని భవిష్యత్తు సంస్కారం, విజ్ఞత, వివేకం, ఆదర్శంగా అలవాటు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. అక్కడ పాల్గొన్న వారిని ఉద్దేశించి నాగ జగదీష్ మాట్లాడుతూ... లక్ష్యాన్ని నిర్దేశించుకున్న యువత గమ్యం చేరేవరకు వెనక్కి తిరిగి రాకూడదని స్వామీ వివేకానంద చెప్పిన మాటలను యువత పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఈరోజు ఉదయం గొల్ల వీధిలో అడ్వకేట్ సాయి ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించి పేదలకు నాగ జగదీష్ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## సరస్ మేళాను సందర్శించిన ఎమ్మెల్యే కన్నా

జిల్లా పరిషత్ (గుంటూరు): గుంటూరు నగరంలో ఏర్పాటు చేసిన సరస్ మేళా–అఖిల భారత ద్వాక్రా బజార్ జాతీయ ప్రదర్శనను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు. మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్లను పరిశీలించారు. అక్కడ ఒక స్టాల్లో ఏర్పాటు చేసిన కాశ్మీర్ టీని సేవించి నిర్వాహకులను అభినందించారు.

## నేషనల్ బ్యాడ్మింటన్ విన్నర్ సూర్య చరిష్మాను అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): అత్యున్నత క్రీడా నైపుణ్యంతో యోనెక్స్ సన్ రైజ్ 87వ బ్యాడ్మింటన్ జాతీయ సీనియర్ ఉమెన్ విభాగంలో విజేతగా నిలిచిన తమిరి సూర్యచరిష్మ ను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. గతేడాది డిసెంబర్ 22వ తేదీ నుంచి 28 వరకు విజయవాడ పటమటలోని చెన్నుపాటి రామయ్య ఇండోర్ స్టేడియంలో 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ -2025 జరిగింది..ఈ ఛాంపియన్ షిప్ -2025 లో సీనియర్ ఉమెన్ విభాగంలో విన్నర్‌గా నిలిచిన విజయవాడకు చెందిన సూర్యచరిష్మ ను సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌కి ఆహ్వానించి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తను సాధించిన మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ కు చరిష్మా చూపించింది. చరిష్మా అభిరుచి తెలుసుకుని చిన్నప్పటి నుంచి బ్యాడ్మింటన్ క్రీడలో ప్రోత్సహించినందుకు తండ్రి నవీన్ బాబును ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశంసించారు. తనని అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్‌కి సూర్యచరిష్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ కోచ్ కె.భాస్కర్ పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో అంతర్భాగం రంగవల్లులు

**●రంగురంగుల ముగ్గులతో పండుగ సంబరాలకు ప్రత్యేక శోభ**

**●కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**●ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత**



కొత్తపేట (చైతన్యరథం): సంక్రాంతి అంటే మొదటగా గుర్తుకు వచ్చేది రంగవల్లులు, గొబ్బెమ్మలేనని, పల్లెల్లో సంక్రాంతి పనులు మొదలు అయ్యేది కూడా నెల ముగ్గు పెట్టడం తోటే అని, రంగవల్లులు భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం ఉత్సవం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలను ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి చైర్మన్ పొడపాటి తేజస్విని, యువ నాయకుడు బండారు సంజీవ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. వివిధ వర్ణాలతో మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులను ఆయన పరిశీలించారు. మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి, పండుగ సంబరాలకు ప్రత్యేక శోభను చేకూర్చడానికి, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయడానికి ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొత్తం 243 మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి రూ. 20వేలు వైజాగ్ చెందిన కె. లత, రెండవ బహుమతి రూ. 10వేలు, రాజమండ్రికి చెందిన పి ఆదిశ్రీ, మూడవ బహుమతిగా రూ. 5 వేలు ఉచ్చిలికి చెందిన జ్యోత్స్నప్రియలకు ఎమ్మెల్యే అందజేశారు. మరో పదిమందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలందరినీ అభినందించారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో గుడివాడలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం

**●గుడ్లవల్లేరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాము**



గుడ్లవల్లేరు (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన దిగ్విజయంగా ముందుకు సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రోడ్లు,త్రాగునీరు, రైతాంగం ఇలా అనేక వ్యవస్థల్లో.... గుడివాడలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామని అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల సోమవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా రూ. 53 లక్షల సమగ్ర శిక్ష నిధులతో గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయ సమావేశ మందిర నిర్మాణానికి, చిత్రం గ్రామంలో రూ. 34.50 నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని పెంజెండ్ర గ్రామంలో రూ. 19 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న సిసి రోడ్డును ప్రారంభించి.... గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరిగిన ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కొత్త సంవత్సరంలో గుడివాడ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ముఖ్యంగా భావోద్వేగంతో కూడుకున్న సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో, కాలనీల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతూ గుడివాడ అభివృద్ధి సాధించుకుందాం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం గుడివాడ అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే రాము అన్నారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి : బత్తుల తాతయ్యబాబు



బుచ్చయ్యపేట (చైతన్యరథం): రబీ సీజన్లో రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు. సోమవారం వడ్డాది పీఏసీఎస్లో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. అన్నదాతల అవసరాలకు అనుగుణంగా అవసరమైతే మరింత లోడ్ తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోతాదుకు మించి ఎరువులు వాడొద్దని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల ప్రకారమే ఎరువుల వినియోగం ఉండాలన్నారు. అన్నదాతలు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలి : బత్తుల తాతయ్యబాబు



జగ్గంపేట (చైతన్యరథం): కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. భోగిమంటలు, రంగవల్లులు, కోలాటం, భరతనాట్యం, హరిదాసు, బుడమొక్కలు, సోది చెప్పడం, గంగిరెద్దు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ..



సంక్రాంతి పండుగ విశిష్టతను భావితరాలకు తెలియజేసే విధంగా అన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతు జీవితం, సమాజంలో అన్నదాతల ప్రాధాన్యత ఏంటనే విషయాలను ప్రతిబింబిస్తూ వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. అందరూ కలిసికట్టుగా పండగను నిర్వహించుకోవాలని కోరారు. ఎన్డీయే కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షించగా ఉందని, ఎవరెన్ని చెప్పినా రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వివాదాలు వద్దు-ఐక్యతే ముద్దు

**●పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం**

**●పోలవరం-నల్లమల సాగర్ వల్ల ఎవరికీ నష్టం ఉండదు**

**●జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): గోదావరి నదికి సంబంధించి ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్ట్ వల్ల ఎవరికీ నష్టం లేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు సిజెఐ సూచనల మేరకు ఈ ప్రతిపాదిత ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ వేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకున్న నేపథ్యంలో సోమవారం రామానాయుడు ఈ విషయమై స్పందించారు. పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై తెలంగాణా అభ్యంతరాలను సుప్రీం కోర్టు డిస్పోజ్ చేయడంపై మంత్రి నిమ్మల మాట్లాడుతూ, ఉభయ తెలుగు రాష్ట్రాలు బాగుండాలని మొదటి నుంచీ, కోరుకుంటున్నామని చెప్పారు. ఏటా వృధాగా సముద్రంలో కలుస్తున్న 3వేల టిఎంసిల నీటిలో 200 టిఎంసిలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం. అపోహలు విడనాడి ఇప్పటికైనా సహకరించమని రామానాయుడు కోరారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణాకు ఎటువంటి నష్టం లేదని ముందునుండి మేం చెబుతూనే ఉన్నామన్నారు. తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో కలసి అభివృద్ధి చెందాలనే సిఎం చంద్రబాబు ఆకాంక్షను ఈ సందర్భంగా రామానాయుడు మరోసారి గుర్తు చేశారు. గత 50 ఏళ్ళలో గోదావరి వరదనీరు 1,53,000 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసి పోయిన సంగతి గుర్తు చేసుకుంటూ ఆవేదన చెందారు. ఈ సంవత్సరం కూడా 4600 టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకి పోయిందని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత గోదావరి ఎగువన కాళేశ్వరం కు ఏమాదిరిగా అనుమతి ఇచ్చారో, ఆవిధంగా దిగువన పోలవరం-నల్లమలసాగర్ కు అనుమతి ఇవ్వమంటున్నాం. మా కోరిక సమంజసమైనది, సహేతుకమైనది. సహజ న్యాయ సూత్రాలకు లోబడినదని ఆయన అన్నారు. పోలవరం దగ్గర వరద నీరును ఉపయోగించుకుంటే, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకోవాలి, లేదంటే సముద్రంలో ఉప్పునీటిలో కలిసిపోతుంది. అలాంటప్పుడు తెలంగాణకు నష్టం జరిగే ప్రశ్నే లేదన్నారు. గోదావరిలో పుష్కలంగా నీరు ఉందనే ఆనాడు రాష్ట్ర విభజన తర్వాత కాళేశ్వరాన్ని తెలంగాణ నిర్మాణం చేస్తున్నా, మేము అడ్డుకోకుండా సహకరించామన్నారు.

# జగన్‌కు మతిభ్రమించింది

**●మండిపడ్డ ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతి పట్ల జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు పూర్తిగా అర్థం లేని, వాస్తవాలకు విరుద్ధమైన, దుష్ప్రచార రాజకీయానికి నిదర్శనం అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తీవ్రంగా ఖండించారు. కృష్ణ నది పక్కన అమరావతి నిర్మిస్తే మునిగిపోతుంది ప్రమాదకరం అంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించడానికి జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నించడం రాజకీయ విషం కక్కడమే తప్ప ప్రజలకి మేలు చేద్దాము అన్న ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. నదుల పక్కనే నాగరికత ఇది చరిత్రకు తెలిసిన సత్యం ప్రాచీన యుగం నుంచి నేటి ఆధునిక కాలం వరకు నదుల పక్కనే నాగరికతలు వికసించాయి. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా నదీ తీరాలే నగరాల పుట్టుకకు కారణమయ్యాయి. వారణాసి – గంగా, పాట్నా – గంగా, ఢిల్లీ – యమునా. కోల్‌కతా -- హూగ్లీ, హైదరాబాద్ మూసి, విజయవాడ-కృష్ణ, లక్నో- గోమతి ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోని ప్రధాన నగరాలన్నీ నదుల ఒడ్డునే ఉన్నాయి. అయితే అమరావతి విషయంలో మాత్రమే మునిగిపోతుంది అంటూ మాట్లాడటం జగన్‌రెడ్డి యొక్క రాజకీయ కుట్రకి నిదర్శనం కాదా అని నరహరి వరప్రసాద్ ప్రశ్నించారు. శాస్త్రీయ అధ్యయనాలు ఉన్నా కావాలనే వక్రీకరణ చేస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ముందు వరదలపై, భూగర్భ జలాలపై, ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర శాస్త్రీయ అధ్యయనాలు జరిగాయి. నగరాన్ని కృష్ణ నది వరదల నుంచి రక్షించడానికి అవసరమైన ఎంబాంక్‌మెంట్లు, డ్రైనేజీ వ్యవస్థలు, ప్లాట్ లెవల్ డిజైన్ అన్నీ నిపుణుల సూచనల మేరకే రూపొందించబడ్డాయి. అయినా కూడా వాటన్నింటినీ విస్మరించి, ప్రజలను భయపెట్టేలా మాట్లాడటం అజ్ఞానం కాదు... కావాలనే చేస్తున్న కుట్ర అని ఆయన ఆరోపించారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలన రాష్ట్రానికి తీరని నష్టం. వైసీపీ ప్రభుత్వ ఐదు సంవత్సరాల పాలనలో రాజధాని లేకుండా రాష్ట్రాన్ని అనాధలా రాష్ట్రాన్ని దేశంలో నవ్వులపాలు చేశాడు వైసీపీ ప్రభుత్వంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు కోల్పోయింది. అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది. ఇవన్నీ ప్రజలు మరచిపోయారని భావించి ఇప్పుడు మళ్లీ దుష్ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు అని నరహరి వరప్రసాద్ మండిపడ్డారు.

## చీరాలలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**◆పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య**



చీరాల (చైతన్యరథం): చీరాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు శారద్యంలో చీరాల ఎన్.ఆర్.పి.యం హై స్కూల్ ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, బోగి మంటలు, పొంగళ్ల కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల నాట్యాలు, కోలాటాలు నిర్వహించి ప్రజలకు సంప్రదాయ పండుగ వాతావరణాన్ని అందించారు. చీరాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు మద్దూలూరి మాలకొండయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అనేది మన సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే గొప్ప పండుగ అని అన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది సమిష్టిగా చీరాల పట్టణంలో ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే చీరాల పట్టణంలో ఉన్న సమస్యలపై ప్రతి అధికారి బాధ్యతగా పనిచేసి, వాటి పరిష్కారానికి మున్సిపాలిటీ చర్యలు చేపట్టాలని సూచించారు.

మహిళలు ముగ్గులు వేస్తూ, హరిదాసు కీర్తనలు, బోగి మంటలు, గాలి పాటలతో కార్యక్రమం చక్కటి వాతావరణంలో నిర్వహించారని ఎమ్మెల్యే ప్రశంసించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే మద్దూలూరి మాలకొండయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యార్లగడ్డ సొంత నిధులతో పశుపోషకులకు కన్సోలేషన్ బహుమతులు




గన్నవరం (చైతన్యరథం): పశు పోషణ పట్ల మక్కువ కలిగిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పశువుల పట్ల తనకున్న ఆప్యాయతను, పశు పోషకుల పట్ల అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆదివారం జరిగిన గోవులు, దూడల అందాల పోటీల్లో విజేతలకు ఆదివారం రాత్రి ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ పశుపోషకులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కడప, కర్నూలు వంటి దూర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయ, ప్రయాసలకోర్చి ఇక్కడికి వచ్చి పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించలేని వారిని ఉత్తి చేతులతో పంపించి నిరుత్సాహపరచటం తగదని వారికి ప్రోత్సాహకంగా బహుమతులు ఇవ్వటం సబబుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈమేరకు కడప, కర్నూల్ నుండి వచ్చిన రైతులకు రూ.10 వేలు నగదును బహుమతిగా తాను ఇస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ సభ ముఖంగా ప్రకటించారు. తన కార్యాలయం నుండి నగదు తీసుకుని పశుపోషకులకు ఫోన్ పే ద్వారా బదిలీ చేయాలని పోటీల నిర్వాహకులు కాసర్నేని రాజా, వెంకటనారాయణలను ఆదేశించారు. పశు పోషకులను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే వెంకటరావును ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## ప్రయాణీకులతో కిక్కిరిసిన విజయవాడ బస్ స్టాండ్



సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసింది. సొంతూళ్లకు చేరుకునేందుకు వేలాది మంది జనం బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. గత మూడు రోజులుగా ఈ రద్దీ కొనసాగుతోంది. హైదరాబాద్‌తో పాటు దూర ప్రాంతాల నుంచి విజయవాడకు చేరుకుంటున్న ప్రయాణికులు ఇక్కడి నుంచి తమ గ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. అయితే, ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో చాలా మందికి సీట్లు దొరకడం లేదు. మరిన్ని ఆర్టీసీ సర్వీసులు నడపాలని అధికారులను ప్రయాణీకులు కోరుతున్నారు.

# అభివృద్ధిపై అసూయతోనే జగన్ దుష్ప్రచారం

**◆ప్రజల ఆస్తుల్ని కబళించే ప్రయత్నమే జగన్‌ను 11 స్థానాలకు పడేసింది**

**◆పట్టాదారు పాసు పుస్తకాల తప్పుల్ని రెవెన్యూ యంత్రాంగం త్వరగానే సరిచేస్తుంది**

**◆పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు**



యద్లపాడు (చైతన్యరథం): ప్రభుత్వ సొమ్ముతో పాటు.. తమ ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరువలేరని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసూయంతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కూటమి నాయకులతో కలిసి యద్లపాడు మండలం తిమ్మాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలిద్దరూ ప్రభుత్వ నిధులు, గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, పలువురు దాతల సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇరువురూ రాజుముద్రతో ముద్రించిన ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా రైతులకు అందచేశారు. తర్వాత గ్రామంలోని బొడ్డురాయి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నవితరణ చేశారు.

**ప్రజల ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్‌ను 11 స్థానాలకు పడేసింది**

ప్రజల భూములు, ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్‌ను 11 స్థానాలకు పడేసిందని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం ద్వారా జగన్ తన పతనానికి తానే నాంది పలికాడన్నారు. పాసు పుస్తకాల్లోని తప్పులపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రెవెన్యూ యంత్రాంగం వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తుందన్నారు. జగన్ తన ఫొటోతో పాస్ పుస్తకాలు వేసుకుంటే. కూటమిప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో వాటిని ముద్రించిందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకొచ్చారని చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన శ్మశాన స్థలాన్ని రూ.25 లక్షలతో కొనుగోలు చేసి, మరో రూ.30 లక్షలతో దాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు అయిన ఆలూరి శ్రీనివాసరావు పేదల ఇళ్ల స్థలాల కోసం 2 ఎకరాలు దానం చేయడానికి ముందుకురావడంపై ప్రత్తిపాటి ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. దాత నాగండ్ల రాంబాబు సహకారంతో రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చిందన్నారు. దళితవాడలో వాలీబాల్ కోర్టును కూడా అభివృద్ధి చేశారన్నారు. గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులంతా ఐక్యంగా పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ముద్దన సాంబశివరావు, బొడ్డపాటి సాంబశివరావులు తిమ్మాపురంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనసులు గెలిచారని ప్రత్తిపాటి ప్రశంసించారు.

**ఐక్యతే అభివృద్ధి పథన నిలిపింది : ఎంపీ లావు**

తిమ్మాపురం గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల ఐక్యత చూస్తే ముచ్చటేస్తోందని, వారందరి సమష్టి సహకారమే నేడు గ్రామాన్ని అభివృద్ధిపథన నిలిపిందని ఎంపీ లావు శ్రీకష్ణ దేవరాయలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన చెప్పారు. అభివృద్ధిలో తిరుగులేని విధంగా తిమ్మాపురం మారాలని, నియోజవకర్గంతో పాటు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు.

## ప్రతిభాపురస్కారాల అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ




వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణంలోని వై.కన్వెన్షన్ హాల్‌లో ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. జీవీ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా తమ తల్లిదండ్రులకు మరియు వినుకొండ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కేవలం ఉపాధ్యాయుల సంక్షేమమే కాకుండా, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయాలు యువతకు దిక్సూచి




విజయవాడ (చైతన్యరథం): స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని (జాతీయ యువజన దినోత్సవం) టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవితం సేవ, సాధన, త్యాగాల సమ్మిళితమని అన్నారు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా ఆధ్యాత్మికోన్నతిని సాధించిన స్వామి వివేకానంద, అదే సమయంలో సమాజ సేవే పరమార్థమని ప్రపంచానికి చాటారని దేవినేని పేర్కొన్నారు. "సత్యమే నా దైవం, విశ్వమే నా దేశం" అనే విశాల భావజాలంతో యువతను జాగృతపరిచిన మహానుభావుడు స్వామీజీ అని కొనియాడారు. వేదాంత సత్యాలను అరణ్యాల నుంచి జనజీవనంలోకి తీసుకువచ్చి, భారత యువతలో ఆత్మవిశ్వాసం నింపిన యుగపురుషుడని తెలిపారు. 1893లో షికాగోలో జరిగిన ప్రపంచ మతసభలో భారతీయ తత్త్వాన్ని గర్వంగా ప్రపంచానికి పరిచయం చేసిన తొలి హిందూ సన్యాసి స్వామి వివేకానంద అని గుర్తు చేశారు. ఆయన వాగ్ధాటికి ముగ్ధులైన పాశ్చాత్యులు భారత సంస్కృతి గొప్పతనాన్ని గుర్తించారని అన్నారు. తిరిగి భారతదేశానికి వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి యువతకు దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. అభయం, అహింస, ఆనందం, అసంగత్వం వంటి గుణాలతో కూడిన జీవనమే నిజమైన ఆధ్యాత్మిక సాధన అని స్వామి వివేకానంద బోధనల సారమని చెప్పారు. నేటి యువత స్వామీజీ ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని వ్యక్తిగత వికాసంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడాలని దేవినేని ఉమామహేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని స్వామి వివేకానందకు నివాళులు అర్పించారు.

# యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద




## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళి

కోవూరు, (చైతన్యరథం): యువత సన్మార్గంలో నడవాలని స్నేహితుల్లో ఎవరైనా దారి తప్పి వుంటే వారిని సంస్కరించాల్సిన బాధ్యత కూడా యువతపై ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా బుచ్చిరెడ్డి పాళెం డీఎల్ఎన్నార్ హైస్కూల్ వద్ద నుంచి ప్రారంభమైన 3కే రన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ "సే నో టు గాంజ" నినాదంతో తలపెట్టిన 3కే రన్ దారి తప్పిన యువతకు సందేశం లాంటిదన్నారు. యువశక్తిని సరైన దిశలో మళ్ళించడానికి బుచ్చిరెడ్డి పాళెం యువత చేసిన కృషిని ఆమె అభినందించారు. చదువొక్కటే కాకుండా క్రీడలు, 3కే రన్ సందేశాత్మక కార్యక్రమాలు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. కష్టపడి చదివి కన్న వాళ్ళ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చాలని ఆమె యువతకు హితవు పలికారు. మత్తు పదార్థాల సేవనానికి వ్యతిరేకంగా యువత తలపెట్టిన అవగాహన కార్యక్రమం నిరంతరం కొనసాగాలని ఆమె సూచించారు. నెల్లూరు జిల్లా పోలీసు అసాంఘిక శక్తుల పాలిట సింహ స్వప్నంగా పనిచేస్తుందని కొనియాడారు. నేరాల నియంత్రణలో యువత కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని ఆమె యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్ పర్సన్ దొడ్ల విజయలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, మండల రూరల్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, అర్బన్ టిడిపి అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య బుచ్చి పట్టణ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మన్నేటికోటలో అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభం



## పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, (చైతన్యరథం): పేదల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ అమృత ధార పథకం కింద సోమవారం ఉలవపాడు మండలం, మన్నేటికోటలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2017లో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ లు ఇప్పటికీ అద్భుతంగా పనిచేస్తున్నాయన్నారు. అలాగే ఇటీవల విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు ఉచితంగా చేయిస్తూ కంటి అద్దాలు అందజేస్తున్నామన్నారు. కందుకూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కూడా సేవలు అందిస్తామన్నారు. ఉలవపాడు మండలంలో ఇది రెండవ ప్లాంటని చెప్పారు. దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించి వారిలో ఆత్మవిశ్వాసం నింపామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న వృద్ధులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. గ్రామంలో ఎప్పటినుంచో నీటి వసతి సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ అమృత ధార ప్లాంట్ ఏర్పాటు అయిందనీ గ్రామస్తులు అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు శివ, మన్నేటికోట సర్పంచ్ బసవయ్య, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరి రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేముల కుటుంబాన్ని పరామర్శించిన గూడూరి

### టీడీపీ పక్షాన అండగా ఉంటామని హామీ

త్రిపురాంతకం, (చైతన్యరథం): మండలం, వెల్లంపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేముల రాంబాబు కుటుంబాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు త్రిపురాంతకం మండల నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## కొండబిట్రగుంట ఆలయఅభివృద్ధి పనుల పరిశీలన

### పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

బోగోలు, (చైతన్యరథం): బోగోలు మండలంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కావలి శాసనసభ్యుడు కావ్య కృష్ణారెడ్డి సోమవారం ఆలయ అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి భాగంగా కోనేరు అభివృద్ధి, నూతన కళ్యాణ మండపాలు,తూర్పు రాజగోపురం, తూర్పు రాజగోపురం మెట్లు నిర్మాణం,స్వామి వారి రథం భద్రపరచు గది, ప్రహరీ గోడ నిర్మాణం,మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు, భక్తులకు అవసరమైన వసతులు, ఆలయ సుందరీకరణ, రహదారి, త్రాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై ఎమ్మెల్యే గారు అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా స్వామి దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి



చేయాలని ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు..ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎమ్మెల్యే ముచ్చటిస్తూ, ఆలయ అభివృద్ధి గ్రామ అభివృద్ధితో ముడిపడి ఉందని, భక్తుల సంఖ్య పెరిగితే ప్రాంతానికి ఆర్థికంగా కూడా మేలు జరుగుతుందని అన్నారు. ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే 35 మంది లబ్ధిదారులకు 49 లక్షల 95 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు.

# మహోన్నతుడు స్వామి వివేకానంద

నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద కేవలం 39 సంవత్సరాలే జీవించినా, ఒక యుగానికి అవసరమైన స్ఫూర్తిని యువతలో నింపారన్నారు. 133 సంవత్సరాల క్రితం చికాగోలో ఆయన చేసిన ప్రసంగం గురించి ఇంకా మాట్లాడు కుంటున్నామంటే ఆయన తన ప్రసంగం ద్వారా దేశ ప్రజలను ఎంత ప్రభావితం చేసారో అర్థమౌతుందన్నారు. ఈ ప్రసంగం ద్వారా భారతదేశ సంస్కృతిని,దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటారన్నారన్నారు. ప్రపంచ దేశాల్లోని యువత మన సంస్కృతి వైపు ఆకర్షితులు అవుతుంటే మన యువత విదేశీ సంస్కృతీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో స్వామి వివేకానంద బోధనలు గురించి ప్రభుత్వాలు విస్తృత ప్రచారం కల్పించినేటి యువతను మేల్కొలపాలన్నార.

లి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ వారి చూపిన మార్గంలో అందరం పయనిద్దాం. మానవ సేవ చేయడమే నిజమైన సేవ అని వివేకానంద చెప్పిన స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అనే మూల సిద్దాంతంతో తెలుగుదేశం పార్టీ ని స్థాపించారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంచి జ్ఞానేంద్ర, తాళ్ల నరసింహ స్వామి, దర్శి హరికృష్ణ, నెల్లూరు మురళి, గోవిందరాజులు, శ్రీదేవి, షేక్ రసూల్, ఉప్పు భాస్కర్, బాబు గౌడ్, ఖాజనా బ్రహ్మయ్య, బాపనపల్లి శశిధర్, యర్రా ధనుంజయ్య, చింతగుంటశేషు, యంసి సుబ్రహ్మణ్యం, వల్లూరు బాల, వి మన్నారు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, (చైతన్యరథం): ప్రజా సమస్యలకు పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పాల్గొని, నియోజకవర్గ ప్రజల నుంచి 122 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజలు పాల్గొని తమ సమస్యలకు సంబంధించిన అర్జీలు సమర్పించారు. ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, ఇళ్ల స్థలాల మంజూరు, విద్యుత్, డ్రైనేజ్, పెన్షన్లకు, నీటికి సంబంధించిన వినతులు అధికంగా అందాయి. ప్రజల నుంచి వచ్చిన అన్ని వినతులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు పరిష్కరించలేని పరిస్థితిలో సంబంధిత అర్జీదారులకు స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు బాటలో పార్టీ బలోపేతానికి కృషి



## కార్యకర్తలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పిలుపు

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం చాలా ఉందని స్థానిక ఎమ్మెల్యే శ్రీ సత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అన్నారు. నియోజకవర్గంలోని రోళ్ల మండలం, గుడ్డుగుర్కి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గుడ్డుగుర్కి గ్రామ పంచాయతీ పరిధిలోని గుడ్డుగుర్కి, గొట్టుగుర్కి, దాసప్పపాళ్యం, వానప్పపాళ్యం, జీ.ఎన్.పాళ్యం, క్యాతప్పపాళ్యం, గొట్టుగుర్కి గొల్లహట్టి, గుడ్డుగుర్కి గొల్లహట్టి గ్రామాల నాయకులతో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పదే పదే చెప్పే విషయాలను ప్రతి నాయకుడు, కార్యకర్త గుర్తుపెట్టుకోవాలన్నారు. టీడీపీకి కార్యకర్తే అధినేత అనే విషయాన్ని ఎవరూ మర్చిపోకూడదన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కటై పార్టీని బలవంతం చేసుకుంటూ ముందుకు నడపాల్సిన అవసరం చాలా ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ...ప్రజలకు అండగా నిలవాలి. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లోని పలు సమస్యలను నాయకులు, కార్యర్తలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీధిలైట్లు, సిమెంటు రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీలు, భూమి సమస్యలు, ట్రాన్స్ ఫార్మర్లు, పెన్షన్లు వంటి వివిధ రకాల సమస్యలను గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రతి సమస్యను ఎమ్మెల్యే నోట్ చేసుకున్నారు. సమావేశంలో తలెత్తిన ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రూ 2.5 కోట్లతో చేపట్టిన రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టారు. పుట్టపర్తి ఎయిర్ పోర్టు రోడ్డులో ట్రాఫిక్ సమస్యకు బైపాస్ రోడ్డు నిర్మాణంతో పరిష్కారం లభించింది. పుట్టపర్తి రింగ్ రోడ్డు నాణ్యత ప్రమాణాలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.

# మానవాళికి స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు

కర్నూలు, (చైతన్యరథం): స్వామి వివేకానంద జన్మదిన కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు గుడిశ క్రిష్ణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి పూల నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వామివివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశాన్ని జాగృతం చేయ్యడమే కాకుండా అమెరికా ఇంగ్లాండు లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతినికి ఉంది. గురువు రామక్రిష్ణపరమహంస గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారన్నారు. అమెరికా ప్రజానీకం బ్రహ్మరధం పట్టింది. 1984లో భారత ప్రభుత్వం వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. నాగేంద్ర, యల్.వి.ప్రసాద్, వెంకట్రాముడు, రాజశేఖరరెడ్డి, మల్లికార్జునగౌడ్, సత్రం రామక్రిష్ణుడు, పి.హనుమంతరావుచౌదరి, బాలవెంకటేశ్వరరెడ్డి, ల్గొన్నారు.



బెంగళూరు-విజయవాడ హైవే నిర్మాణంలో భాగమైన సత్యసాయి జిల్లా పుట్టపర్తి గ్రామీణ మండలంలో 56 కి.మీ. మూడు వరుసల రహదారిని రికార్డు స్థాయిలో పూర్తిచేసి 4 గిన్నిస్ రికార్డులు సాధించిన ఎన్‌హెచ్‌ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌అ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ చైర్మన్ జగదీష్ కదంకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గారితో కలిసి అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి కే పార్ధసారధి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు

# పేదల ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబుకు ప్రధానం



## ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే ముత్తుముల

మార్కాపురం, (చైతన్యరథం): జిల్లా, కంభం మండలంలోని టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంభం మండల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు సమస్యలు వినిపించారు. అందులో కొన్ని సమస్యలను అధికారుల సమక్షంలోనే వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని, "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండల పార్టీ అధ్యక్షుడు, మండలంలోని ఆరు పంచాయతీల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన పలమనేరు శాసన సభ్యుడు అమరనాథ రెడ్డి

# సంక్షేమమే లక్ష్యంగా కూటమి కీలక నిర్ణయాలు

## కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మి వెల్లడి

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి టీడీపీ పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో సోమవారం తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తిరుమల కొండపై వైసీపీ నాయకులు కావాలని చేస్తున్న దుష్ప్రచారాల చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఖాళీ మద్యపు సీసాలను కొండపైకి తీసుకువెళ్లడం అత్యంత నీచమైన చర్య అని అన్నారు. ఇలాంటి దుర్మార్గపు కుట్రలకు పాల్పడే వారిని శ్రీ వెంకటేశ్వర స్వామి ఎప్పటికీ క్షమించరని ఆమె స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక కీలక సంస్కరణలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ చార్జీలను తగ్గించడం, ట్రూ-అప్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వం భరించడం ద్వారా సామాన్యులకు ఊరటనిచ్చిందన్నారు. ఆక్వా రైతులకు గతంలో ఎన్నడూ లేని విధంగా సబ్సిడీలు అందిస్తూ, తక్కువ ధరకే విద్యుత్ అందించేలా స్పష్టమైన ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ రంగాన్ని వ్యాపార వనరుగా మార్చి అవినీతి స్కాముల పరంపర కొనసాగిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి, పారదర్శక పాలన అందిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ఎస్సీ, ఎస్టీలకు పూర్తిగా ఉచితంగా అందిస్తూ, ఇతర వర్గాలకు రూ.78 వేల వరకు సబ్సిడీతో అమలు చేస్తున్న ప్రభుత్వం,కూటమి ప్రభుత్వమేనని అన్నారు. ఉపాధి హామీ పథకంలో జీ రామ్‌జీ స్కీమ్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచుతూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచిస్తారని డాక్టర్ పనబాక లక్ష్మి పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు బ్యాంకుల చుట్టూ తిరిగి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఆన్లైన్ విధానంలోనే రుణాలు పొందేలా ప్రభుత్వం సరికొత్త విధానాన్ని రూపొందించిందని తెలిపారు. మీడియా సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ఎంపీ వేమిరెడ్డి దంపతులు

నెల్లూరు, (చైతన్యరథం): నడవలేని దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన ట్రై సైకిల్స్ అందజేత నిర్విఘ్నంగా సాగుతోంది. సోమవారం వీపిఆర్ నివాసంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దొరవారిసత్రం మండలం తుంగమడుగు గ్రామానికి చెందిన మాలపాటి వెంకటయ్య అనే దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేశారు. కార్తీకమాస లక్ష దీపోత్సవం సందర్భంగా అక్కడ తారసపడిన దివ్యాంగుడికి ట్రై సైకిల్ ఇస్తామని నాడు విపిఆర్ దంపతులు ఇచ్చిన హామీ మేరకు సోమవారం ట్రై సైకిల్ అందజేశారు. ఆత్మ విశ్వాసానికి వైకల్యము అడ్డుకాదని వారు పేర్కొన్నారు. దివ్యాంగులు ట్రై సైకిల్స్ ద్వారా తమ జీవితాన్ని ప్రభావవంతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు.



చైతన్యరథం

# అమెరికా నిర్బంధంలో భారత నేవీ ఆఫీసర్

## విడిపించాలని ప్రధాని మోదీకి తల్లిదండ్రుల వినతి



ఇంటర్నెట్స్, రష్యా జెండాతో వెళ్తున్న వెనెఋవెలా 'మ్యారినెరా' నౌకతో పాటు మరో నౌకను అమెరికా సీజ్ చేసిన విషయం తెలిసిందే, మ్యారినెరా పేరుతో ఉన్న నౌక సిబ్బందిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా మీడియా ఇప్పటికే వెల్లడించింది. వారు హిమాచల్ ప్రదేశ్, కేరళ, గోవాకు చెందినవారు. కాగా హిమాచల్ ప్రదేశ్‌లోని పాలంపూరుకు చెందిన రక్షిత్ చౌహాన్ మర్చంట్ నేవీ ఆఫీసర్ వచ్చే నెల ఆయన వివాహం జరగాల్సి ఉంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం చౌహాన్‌ను రష్యా సంస్థ తొలిసారి సముద్రంపై విధులకు పంపింది. అది కూడా వెనెజువెలాకు. జనవరి ఏడున చివరిసారి చౌహాన్‌తో మాట్లాడామని ఆయన కుటుంబం వెల్లడించింది. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా దళాలు నౌకను సీజ్ చేశాయి. "మా కుమారుడు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడండి" అని రక్షిత్ తల్లి రీతాదేవి ప్రధాని మోదీని అభ్యర్థించారు. ఫిబ్రవరి 19న తన కొడుకు వివాహాన్ని నిశ్చయించామని చెప్పారు."రక్షిత్ 2005లో రష్యా సంస్థలో మర్చంట్ నేవీ ఆఫీసర్‌గా చేరాడు. కొన్నిరోజుల క్రితం చివరిసారి మాట్లాడినప్పుడు అంతా బాగానే ఉందన్నాడు. వెనెజువెలాలో అమెరికా మిలిటరీ చర్య కారణంగా వెంటనే ఆ దేశం నుంచి తిరిగిరావాలని రష్యా సంస్థ సూచించినట్లు చెప్పాడు. ఇంతలో తమ కుమారుడు ఉన్న షిప్ సీజ్ అయిందని జనవరి 10న మాకు తెలిసింది" అని చౌహాన్ తండ్రి వెల్లడించారు. ఈ పరిణామాలపై ఇప్పటికే విదేశాంగ శాఖ స్పందించింది. అందులో ఉన్న భారతీయుల వివరాలను నిర్ధరిస్తున్నట్లు చెప్పారు. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా, వారిలో ఉక్రెయిన్, జార్జియా. రష్యన్ పౌరులు ఉన్నట్లు సమాచారం.

# మాకు భారత్ తరువాతే ఎవరైనా!

## యూఎస్ రాయబారి సెర్గియో గోర్



అమెరికాకు భారత్ అత్యంత కీలక భాగస్వామి అని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ అన్నారు. భారతకు అమెరికా రాయబారిగా సోమవారం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గోర్ మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీ మధ్య స్నేహ బంధం నిజమైనదేనన్నారు. "భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద దేశం, మా రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం అనేది చాలా కీలకం. వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. భద్రత, సాంకేతికత, ఆరోగ్యం, ఇంధనం వంటి రంగాల్లోనూ రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుంది. మాకు భారత్ తర్వాతే ఎవరైనా" అని సెర్గియో గోర్ తెలిపారు. ట్రేడ్ డీల్కు సంబంధించిన జనవరి 13న భారత్–అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్, మోదీ స్నేహబంధం గురించి మాట్లాడుతూ.. "నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే వాటిని పరిష్కరించుకుని ముందుకుసాగేందుకే వారు ప్రయత్నిస్తారు" అని అన్నారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇక, సిలికాన్ సరఫరా కోసం అగ్రరాజ్యం నేతృత్వంలో ఏర్పాటైన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు అమెరికా రాయబారి వెల్లడించారు.

# పీఎస్ఎల్వీ ప్రయోగంలో అంతరాయం

## దారి తప్పిన రాకెట్ గమనంపై విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ –సీ62 రాకెట్ ప్రయోగంలో అంతరాయం ఏర్పడింది. దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్–ఎన్1" లేదా 'అన్వేష'. ఉపగ్రహాన్ని కక్ష్యలోకి మోసుకెళ్లిన ఈ రాకెట్లో సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ వి నారాయణన్ వెల్లడించారు. ఈ ప్రయోగం మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. అయితే, మూడో దశ వరకు సాఫీగానే సాగిందని, ఆ తర్వాత కొంత అంతరాయం ఏర్పడిందని తెలిపారు. మూడో దశ చివర్లో రాకెట్ నిర్దేశించిన మార్గంలో వెళ్లలేదని పేర్కొన్నారు. సమస్యకు గల కారణాలను విశ్లేషించి మరిన్ని వివరాలను ప్రకటిస్తామని చెప్పారు. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి సోమవారం ఉదయం 10.18 గంటలకు పీఎస్ఎల్వీ – సీ62 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. 'ఈఓఎస్– ఎన్'తో పాటు భారత్, యునైటెడ్ కింగ్ డమ్, థాయ్‌లాండ్, బ్రెవిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలు కూడా మోసుకెళ్లింది. అయితే, వీటిని కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో ఈ అంతరాయం ఏర్పడింది. 2026లో ఇస్రో చేపట్టిన తొలి ప్రయోగం ఇదే.

న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) చేపట్టిన 9వ పూర్తిస్థాయి వాణిజ్య మిషన్ ఇది. ఈ మిషన్లో ప్రధాన ఉపగ్రహం ఈఓఎస్– ఎన్1. రక్షణ, పరిశోధన, అభివృద్ధి సంస్థ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, సరిహద్దుల్లో నిఘాకు, వ్యవసాయం. విపత్తుల నిర్వహణకు దోహదపడుతుంది.



# భక్తులతో పోటెత్తిన సోమనాథాలయం

## శోభాయాత్రలో ప్రధాని మోదీ

ప్రాచీన జ్యోతిర్లింగ క్షేత్రమైన సోమనాడు భక్తులు కనీవినీ ఎరుగని రీతిలో పోటెత్తారు. గజగజవణికిస్తున్న చలిని ఏమాత్రం లెక్క చేయకుండా శనివారం అర్ధరాత్రి నుంచి మొదలైన తాకిడి ఆదివారమంతా కొనసాగింది. కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా వెలుగులు, పుష్పాలతో చేసిన ఆలంకరణ, డ్రోన్ల ప్రదర్శన ఆ ప్రాంగణమంతటినీ భక్తిప్రపత్తులతో నింపేసింది. ప్రధాని నరేంద్రమోదీ ఈ ఆలయాన్ని సందర్శించిన తర్వాత స్థానికులే కాకుండా సుదూర ప్రాంతాలనుంచి కూడా పెద్దసంఖ్యలో వచ్చిన పరమశివుడిని దర్శించుకున్నారు. వీరిలో చాలామంది శౌర్య యాత్రలో పాల్గొన్నారు. ఆలయానికి దారితీసే రోడ్లన్నీ పూలదండలతో నిండిపోయాయి. త్రిశూలం, ఢమరుకం, ఓం ఆకారాల్లో విద్యుద్దీపాలంకరణలు చేశారు. పువ్వులతో శివలింగాలు తయారుచేశారు. 'అఖండ సోమనాథ్ అఖండ్ భారత్ నినాదాలు ప్రతిచోటా కనిపించాయి. పావుగంట సేపు కొనసాగిన డ్రోన్ షోలో భారీస్థాయి శివుడు, శివలింగం, త్రీడీలో సోమనాథ్ ఆలయం వంటివి భక్తులను కట్టిపడేశాయి. శతాబ్దాల క్రితం ఈ ఆలయంపై జరిగిన దాడి, అనంతర పునర్నిర్మాణ తీరుతెన్నుల్ని వివరించేలా కొన్ని ఆకృతుల్ని తీర్చిదిద్దారు.

### శోభాయమానంగా శౌర్యయాత్ర

శౌర్యయాత్ర పేరిట నిర్వహించిన కార్యక్రమం శోభాయమానంగా కొనసాగింది. జ్యోతిర్లింగ క్షేత్రం వరకు దాదాపు కిలోమీటర్ల మేర ఈ యాత్ర చేపట్టారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రధాని మోదీ అందరికీ అభివాదం చేశారు. కథక్, భరతనాట్యం, మణిపురి వంటి నృత్యాలు ప్రదర్శించడానికి ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేశారు. కార్యక్రమం ఆనంతరం అహ్మదాబాద్, గాంధీనగర్‌ను అనుసంధానం చేసే ఆహ్మదాబాద్ మెట్రో రెండో దశను ప్రధాని ప్రారంభించారు. ఆ మార్గంలో తొలి మెట్రోరైలుకు పచ్చజెండా ఊపారు.

# తమిళనటుడు విజయ్‌కు సమన్లు

కరూర్ తొక్కిసలాట ఘటన దర్యాప్తులో భాగంగా తమిళగ వెట్టి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ సోమవారం సీబీఐ విచారణకు హాజరయ్యారు. ఉదయం ఆయన దేశ రాజధాని దిల్లీకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో తమ నాయకుడికి భద్రత కల్పించాలని దిల్లీ పోలీసులను టీవీకే కోరింది. గతేడాది సెప్టెంబరు 27న కరూర్ విజయ్ నిర్వహించిన ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఘటన జరిగిన ప్రాంతాన్ని దర్యాప్తు సంస్థ అధికారులు పరిశీలించి పలు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఇటీవల విజయ్‌కు సీబీఐ సమన్లు ఇచ్చింది.

# అంతర్జాతీయ పతంగుల పండుగను ప్రారంభించిన ప్రధాని

## ఆకర్షణగా నిలిచిన హనుమాన్ పతంగి

ప్రధాని నరేంద్రమోదీ సోమవారం అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జెతో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న మోదీ, అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీతీరంలో జరుగుతున్న ఈ ఫెస్టివల్లో గాలిపటాన్ని ఎగురవేశారు. ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో హనుమాన్ పతంగి ఆకర్షణగా నిలిచింది. గత ఏడాది ఈ ఫెస్టివల్కు 3.83 లక్షల మంది సందర్శకులు వచ్చారు. ఈ ఏడాది ఆ సంఖ్య 5 లక్షలకు వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఇక్కడికి వచ్చేవారు ధోలవీర, ఐక్యతా విగ్రహాన్ని కూడా సందర్శిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర పర్యాటకానికి ఊతం అభిస్తోందని పేర్కొంది.





# ఇరాన్‌పై దాడికి అమెరికా సన్నాహాలు

**- దాడిచేస్తే ఇజ్రాయెల్, మీరే మా లక్ష్యం**
**- ఇరాన్ స్పీకర్ ఖలీబాఫ్ హెచ్చరిక**

వాషింగ్టన్/టెహ్రాన్: ఇరాన్‌లో ఖమేనీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజాందోళన మరింత తీవ్రరూపం దాల్చింది. ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం తీవ్ర దమనకాండకు దిగటంతో మృతుల సంఖ్య పెరుగుతోంది. గత నెల 28న ప్రారంభమైన ఆందోళనల్లో ఇప్పటివరకు దాదాపు 538మంది మరణించినట్లు సమాచారం. పోలీసులు 10,800 మందిని అరెస్టు చేసినట్లు సమాచారం. మృతుల్లో 48 మంది భద్రతా సిబ్బంది మరణించినట్లు తెలుస్తోంది. ఇరాన్ ప్రజలకు మద్దతుగా అమెరికా, యూరప్ దేశాల్లో కూడా ప్రదర్శనలు జరుగుతున్నాయి. ప్రభుత్వ అణచివేత నేపథ్యంలో ఇరాన్ ప్రజలకు సాయం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. 'స్వాతంత్ర్యం కోసం ఇరాన్ ఎదురుచూస్తోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు ఇరాన్ ప్రజలు పోరాడు తున్నారు. వారికి సాయం చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉంది' అని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇరాన్‌పై వైమానిక దాడులు చేసే అవకాశాలపై ఉన్నతాధికారులు ట్రంప్‌తో శనివా రం చర్చించారు. దీంతో ఇరాన్ పాలకులే లక్ష్యంగా త్వరలో అమెరికా దాడిచేసే అవకాశం ఉందనే ప్రచారం ఊపందు కుంది. మరోవైపు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో శనివారం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో ఫోన్‌లో మాట్లాడి ఇరాన్‌లో తాజా పరిస్థితులపై చర్చించారు. ఇజ్రాయెల్ కూడా దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించింది. ఒకవేళ అమెరికా దాడులు మొదలుపెడితే ఇరాన్ తమపై ప్రతీకార దాడులు చేయవచ్చన్న అంచనాతో దాడిని ఎదుర్కొనేందుకు సిద్ధమైంది.

**ఇజ్రాయెల్, అమెరికాలే మా టార్గెట్: ఇరాన్**

ట్రంప్ ప్రకటనపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమపై ఏ రకమైన దాడి జరిగినా ఇజ్రాయెల్‌తోపాటు అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తామని ఆదివారం హెచ్చరించింది. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు దేశం మొత్తం విస్తరించిన నేపథ్యంలో ఇరాన్ పార్లమెంటు ఆదివారం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సందర్భంగా పార్లమెంటు స్పీకర్ ఖలిబాఫ్.. అమెరికాకు హెచ్చరికలు జారీచేశారు. నిరసన కారులు ఇరాన్ సమాజాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు నిరసనకారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసు కుంటామని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తెలిపారు. మరోవైపు, ఇరాన్ ప్రజల్లో క్రమంగా పాత రాజరికానికి మద్దతు పెరుగుతోంది. 1979లో అంతమైన పహ్లవి రాజరికం సమ యంలో అమలులో ఉన్న సింహం, సూర్యుడి చిత్రాలున్న పతాకాలు దేశమంతా దర్శనమిస్తున్నాయి.



**ట్రంప్‌కు నోబెల్ ఇవ్వొద్దు**

తనకు లభించిన నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్‌నకు ఇచ్చేస్తానని వెనిజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో చేసిన ప్రతిపాదనలపై నోబెల్ సంస్థ స్పష్టత నిచ్చింది. నోబెల్ శాంతి బహుమతిని ఒకసారి ప్రకటించిన తర్వాత దానిని రద్దు చేయడం, బదిలీ చేయడం, ఇతరులతో పంచుకోవడం సాధ్యం కాదని ఒక ప్రకటనలో తేల్చిచెప్పింది. నోబెల్ శాంతి బహుమతి నిర్ణయం శాశ్వతమని పేర్కొంది.



## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే!

**వైరల్‌గా మారిన ట్రంప్ పోస్ట్..**

*అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ది ట్రూత్'లో షేర్ చేసిన ఓ ఫొటో ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ వికీపీడియా కు సంబంధించిన ఫొటో అది. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు ట్రంప్ అని అందులో ఉంది. జనవరి 2026లో ఆయన బాధ్యతలు తీసుకున్నట్లుగా ఉంది. అయితే, మదురోను అమెరికా నిర్బంధించిన తర్వాత డెల్సీ రోడ్రిగ్జ్ వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. డెల్సీ రోడ్రిగ్జ్‌కు అమెరికా కూడా మద్దతు ఇచ్చినట్లు సమాచారం. ఇలాంటి సమయంలో ట్రంప్ ఈ పోస్టు పెట్టడం చర్చకు దారి తీసింది.*

***అమెరికా మారణహోమం..***

*వెనెజువెలాపై సైనిక చర్య తప్పదని గత కొంత కాలంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి మదురోను, ఆయన భార్యను కస్టడీలోకి తీసుకుంది. అమెరికా సైన్యం దాడుల్లో పెద్ద మొత్తంలో వెనెజువెలా, క్యూబన్ సైనికులు చనిపోయారు. వెనెజువెలా స్థానిక మీడియా కథనాల ప్రకారం.. అమెరికా దాడుల్లో 32 మంది క్యూబన్, 23 మంది వెనెజువెలా సైనికులు ప్రాణాలు కోల్పో యారు. చనిపోయిన వారిలో 26 నుంచి 67 సంవత్సరాల వారు ఉన్నారు. ఇద్దరు కల్నల్స్, ఒక లెఫ్టినెంట్ కల్నల్ ఉన్నారు. చనిపోయిన క్యూబన్స్‌లో మదురో సెక్యూరిటీకి చెందిన వారే ఎక్కువగా ఉన్నారు.*

***క్యూబాకు హెచ్చరిక..***

*మదురోను అపహరించడాన్ని క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కనెల్ తీవ్రంగా తప్పుబట్టారు. అమెరికా తమ జోలికి వస్తే పరిస్థితి వేరేలా ఉంటుందని హెచ్చరించారు. క్యూబా అధ్యక్షుడి వ్యాఖ్యలపై ట్రంప్ ఫైర్ అయ్యారు. శనివారం క్యూబాకు అల్టిమేటం జారీ చేశారు. వైరం పక్కన పెట్టి రాజీకి రాకపోతే సైనిక చర్య తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు తన ట్రూత్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'వెనెజువెలా చమురు, నిధుల పైనే క్యూబా ఆధారపడి జీవిస్తోంది. ఇకపై వెనెజువెలా నుంచి క్యూబాకు చమురు, నిధులు అందవు. పరిస్థితి చేయి దాటకముందే రాజీకి రావటం ఉత్తమం' అని అన్నారు.*

## రాజీకి రాకపోతే.. మీకు చుక్కలే!

***క్యూబాకు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక***

వాషింగ్టన్: సైనిక చర్య ద్వారా వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను రాత్రికి రాత్రే అపహరించిన అమెరికా.. తాజాగా క్యూబాకు తీవ్ర హెచ్చరిక జారీచేసింది. వైరం పక్కనబెట్టి రాజీకి రాకపోతే ఆర్థికంగా, చమురుపరంగా క్యూబాను పూర్తిగా ఎండబెడతామని హెచ్చరించింది. ఈ మేరకు ట్రంప్ శనివారం ట్రూత్ సోషల్‌లో పలు పోస్టులు పెట్టారు. 'క్యూబా ఎన్నో ఏళ్లుగా వెనెజువెలా చమురు, నిధులపైనే ఆధారపడి మనుగడ సాగిస్తోంది. ఇకపై ఆ దేశానికి వెనెజువెలా నుంచి చుక్క చమురుగానీ, నిధులుగానీ అందవు. పరిస్థితి చేయి దాటకముందే మాతో క్యూబా రాజీకి రావటం మంచిది' అని హెచ్చరించారు. కాగా, మదురోను అమెరికా అపహ రించటాన్ని క్యూబా అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కనెల్ ఖండించారు. హవానాలో శనివారం నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. అమెరికా చర్య 'రాజ్య ఉగ్రవాదం' అని అభివర్ణించారు. ఈ వ్యాఖ్యలపై మండిపడిన ట్రంప్.. తాజాగా క్యూబాకు అల్టిమేటం జారీచేశారు.




## అమెరికాలో గ్యాంగ్ వార్..

***- కాల్పుల్లో లారెన్స్ బిష్ణోయ్ అనుచరుడి హతం***



వాషింగ్టన్: అమెరికాలోని ఇండియానాలో గ్యాంగ్ వార్ చోటుచేసుకుంది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అనుచరుడిని ప్రత్యర్థి ముఠా సభ్యులు కాల్చిచంపారు. మరో వ్యక్తి గాయపడ్డాడు. మృతిచెందిన వ్యక్తిని హర్యానా నివాసి వీరేందర్ సంభిగా గుర్తించారు. కాగా, లారెన్స్ బిష్ణోయ్ ముఠాపై కాల్పులకు తామే బాధ్యులమని రోహిత్ గోడారా గ్యాంగ్ ప్రకటించింది. తమ గ్యాంగ్‌కు చెందిన బల్జోత్ సింగ్, జస్సా ఈ దారి జరిపినట్టు ఫేస్‌బుక్ పోస్టులో తెలిపింది. లారెన్స్ బిష్ణోయ్ 'ద్రోహి' అని, అతన్ని తాము హెచ్చరిస్తున్నామని, తామిచ్చే సర్‌ప్రైజ్ కోసం వేచి చూడాలని బల్జోత్ సింగ్ ఆ పోస్టులో పేర్కొన్నాడు. కాగా, ముఠా కాల్పుల్లో వీరేందర్ సంభి హతమైన ఘటనపై అమెరికా అధికారులు ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

**రోహిత్ గోడారా గ్యాంగ్**

రోహిత్ గోడారా రాజస్థాన్‌లోని బికనెర్ నివాసి. గతంలో లారెన్స్ బిష్ణోయ్‌తో సన్నిహిత సంబంధాలు నెరిపాడు. బిష్ణోయ్-గోల్డీ బ్రార్ క్రిమినల్ నెట్‌వర్క్‌లో భాగంగా పనిచేసేవాడు. అయితే ఆ తర్వాత అతను సొంత నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. కెనడా, అజర్‌బైజాన్ వంటి పలు దేశాల నుంచి తన క్రిమినల్ ఆపరేషన్లు నడుపుతున్నాడు. బెదిరించి డబ్బులు వసూలు చేయడం, టార్గెట్ హత్యలు, ఆయుధాల స్మగ్లింగ్‌లో రోహిత్ గోడా రా గ్యాంగ్‌కు ప్రమేయం ఉంది. గత ఏడాది నవంబర్‌లో 'ఆపరేషన్ ట్రాక్‌డౌన్'లో భాగంగా హర్యానా పోలీసులు గురుగావ్‌లో రోహిత్ గోడారా ముఠాకు చెందిన నరేష్ కుమార్, సంజయ్ అలియాస్ సంజీవ్ అనే ఇద్దర్ని అరెస్టు చేశారు. వీరిపై రివార్డు ఉందని, సంజయ్‌పై 10 క్రిమినల్ కేసులు, నరేష్‌పై 4 క్రిమినల్ కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. హత్యాయత్నం, అక్ర మంగా ఆయుధాలు కలిగి ఉండటం వంటి కేసులు వీరిపై ఉన్నట్టు చెప్పారు.

## ఫొటోలను బికినీల్లోకి మార్చడం తప్పే:'ఎక్స్'



న్యూఢిల్లీ: కేంద్ర ఐటీ శాఖ తాఖీదుల దెబ్బతో 'గ్రోక్' ఏఐ దుశ్శాసనపర్వానికి అడ్డుకట్ట పడింది! వినియోగదారులు అడి గిందే తడవుగా ఎవరి ఫొటోనైనా బికినీల్లోకి, అశ్లీలంగా, అస భ్యంగా మార్చేయడం తప్పేనని ఈలన్ మస్క్‌కు చెందిన మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' అంగీకరించింది. తన తప్పును ఒప్పుకొంటూ.. ఇలా ఫొటోలను అశ్లీలంగా మార్చాలని గ్రోక్‌ను అడిగిన 600 మంది ఖాతాలను, అశ్లీల కంటెంట్ ఉన్న 3500 పోస్టులను తొలగించింది. ఇకపై అలా జరగకుండా చూసుకుం టామని.. భారతీయ చట్టాలకు లోబడి అశ్లీల కంటెంట్ లేకుం డా చేస్తామని హామీ ఇచ్చింది. అంతేకాదు.. ఇకమీదట గ్రోక్‌ను ఎవరైనా అలా చట్టవిరుద్ధమైన కంటెంట్ ఇవ్వాలని అడిగినా, అశ్లీల కంటెంట్‌ను అప్‌లోడ్ చేసినా వారి అకౌంట్లనూ తొలగి స్తామని హెచ్చరించింది. బ్రిటన్, ఈయూ దేశాలు కూడా గ్రోక్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అమెరికాకు చెందిన ముగ్గురు సెనెటర్లు 'ఎక్స్'ని, గ్రోక్‌ని యాప్‌స్టోర్ల నుంచి తొలగించాలని యాపిల్, గూగుల్ సంస్థలకు లేఖ రాశారు.

### ఆ రెండు వేదికల్లో ఆడండి..

# బంగ్లా క్రికెట్ బోర్డుకు ఐసీసీ కీలక సూచనలు

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు తీవ్ర ఉద్రి క్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్ నుంచి కేకేఆర్ జట్టు రిలీజ్ చేసింది. ఈ పరిణామం తర్వాత బంగ్లా క్రికెట్ బోర్డు, బంగ్లా ప్రభుత్వం ఈ విషయంపై తీవ్రంగా స్పందించాయి. భద్రత కారణాల దృష్ట్యా రానున్న టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌లో బంగ్లా ఆడనున్న మ్యాచ్‌ల వేదికలు మార్చాలంటూ బీసీబీ.. ఐసీసీకి లేఖ రాసింది. తమ మ్యాచులను శ్రీలంకకు తరలించాలని విజ్ఞప్తి చేస్తోంది. అయితే బీసీబీ అభ్యర్థన ను ఐసీసీ సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం.

ఈ అంశం పై ఐసీసీ.. బంగ్లా క్రికెట్ బోర్డు(దీజదీ)కు ఓ కీలక సూచన చేసిన ట్లు వార్తలు వస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం.. బంగ్లాదేశ్ తన గ్రూప్ మ్యాచులను కోల్‌కతా, ముంబై వేదికగా ఆడాల్సి ఉంది. అయితే వాటిని చెన్నై, తిరువనంతపురంలో ఆడాలని ఐసీసీ.. బీసీబీకి సూచించినట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా ఈ విషయాన్ని ఐసీసీ ధ్రువీకరించాల్సి ఉంది. కానీ ఈ ప్రతిపాదన లను బీసీబీ తిరస్కరించినట్లుగా వార్తలు వస్తున్నాయి. అయితే ఏ నిర్ణయమైనా తమ ప్రభుత్వ అనుమతితోనే తీసుకుంటామని.. సొంతంగా ఏ నిర్ణయాలు తీసుకోమని బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లామ్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

**అంపైర్ వివాదం..**

ఆదివారం వడోదర వేదికగా భారత్–న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ అంపైర్ సర్ఫుద్దౌలా సైకత్ విధులు నిర్వహించాడు. అలాగే టీ20 వరల్డ్ కప్ మ్యాచుల్లో కూడా సైకత్, గాజీ సోహెల్ బాధ్యతలు నిర్వ ర్తించనున్నారు. బీసీబీ.. భారత్‌లో తమ జట్టు సభ్యుల భద్రతను సాకుగా చూపుతున్న నేపథ్యంలో సైకత్ అంపైర్‌గా సాఫీగా విధు లు నిర్వహించిన విషయాన్ని ఐసీసీ ప్రస్తావించే అవకాశముంది. అలాగే వరల్డ్ కప్ ప్రారంభం కావడానికి కేవలం నాలుగు వారాల సమయమే మిగిలి ఉన్నందున ఐసీసీ ఈ అంశంపై త్వరలోనే అధికారికంగా స్పందించే అవకాశం లేకపోలేదు.







## ఆ ఒక్క తప్పిదం మా కొంపముంచింది..

**న్యూజిలాండ్ కెప్టెన్ బ్రేస్‌వెల్**

*భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగిన తొలి మ్యాచులో న్యూజిలాండ్ 4 వికెట్ల తేడాతో ఓడింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కి దిగిన కివీస్ జట్టు.. 8 వికెట్లు కోల్పోయి 300 పరుగులు చేసింది. 301 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచులో కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫినిషింగ్‌తో జట్టును గెలిపించాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్ కెప్టెన్ బ్రేస్‌వెల్ తమ పరాజయంపై స్పందించాడు. 'మా ప్రయత్నం పట్ల మేం గర్వపడుతున్నాం. ప్రపంచంలోనే నంబర్ 1 జట్టును ఆఖరి ఓవర్ వరకు తీసుకెళ్లి ఒత్తిడిలోకి నెట్టాం. ఇది ఎప్పుడూ సంతోషానిచ్చే విషయమే. అయితే మేం సరి చేసుకోవాల్సిన విషయాలు కూడా కొన్ని ఉన్నాయి. బ్యాటింగ్‌లో మేం 20 నుంచి 30 పరుగులు అదనంగా చేసి ఉంటే.. ఫలితం మరోలా ఉండేది. గాయం నుంచి కోలుకొని బరిలోకి దిగిన జెమీసన్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతని ప్రదర్శన మాకు సానుకూల అంశం. జెమీసన్ మరో 5 ఓవర్లు వేసి ఉంటే బాగుండేదనిపించింది. మేం బ్యాటింగ్‌లో కూడా రాణించాం. మిచెల్ తన ఫామ్‌ను కొనసాగించాడు. ఇన్నింగ్స్ చివరిలో మేం కొన్ని పరుగులు అదనంగా చేసి ఉంటే మ్యాచ్ మరింత ఆసక్తికరంగా మారేది. మ్యాచ్ స్వరూపాన్ని మార్చే క్షణాలను సృష్టించడం కోసమే ఎన్నో ప్రణాళికలు వేశాం. మ్యాచులో క్యాచ్ డ్రాప్‌లు కూడా ఓటమికి కారణమయ్యాయి. భారత్‌లో లైట్ల కింద ఆడటం అంత సులువు కాదు. కానీ మేం మా కోసం అత్యున్నత ప్రమాణాలను నిర్దేశించుకున్నాం. వాటి కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం' అని బ్రేస్‌వెల్ చెప్పుకొచ్చాడు.*

## ఆ మూడురోజులు ఫ్యాన్స్‌కు నో ఎంట్రీ..

**- ముంబైలో కార్పొరేషన్ ఎన్నికల ఎఫెక్ట్**

మహిళల ప్రీమియర్ లీగ్ 2026కి ఎన్నికల ఎఫెక్ట్ తగలనుంది. డబ్ల్యూపీఎల్‌లో భాగంగా జనవరి 17 వరకు మ్యాచు లన్నీ నవీ ముంబై వేదికగానే జరుగనున్నాయి. అయితే అక్కడ జనవరి 15న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఆ స్థానిక ఎన్నికల నేపథ్యంలో భద్రతా బలగాలు సరిపోవని.. డబ్ల్యూపీఎల్ మ్యాచులకు భద్రత ఏర్పాటు చేయలేమని పోలీసులు బీసీసీఐకి స్పష్టం చేశారు. దీంతో మూడురోజుల పాటు డబ్ల్యూ పీఎల్ మ్యాచ్‌లకు ప్రేక్షకులకు అనుమతి లేనట్టు తెలుస్తోంది. ఎన్ని కల ప్రక్రియతో పాటు డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు ఒకేసారి జరగడం వల్ల భద్రతా ఏర్పాట్లపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుందని పోలీసులు బీసీసీఐకి వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో పోలింగ్ రోజు జరిగే మ్యాచ్‌ను ఫ్యాన్స్ లేకుండానే నిర్వహించనున్నారు. అయితే కేవలం జనవరి 14, 15, 16 తేదీల్లో జరిగే మ్యాచ్‌లకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుందా? లేదా మిగతా అన్ని మ్యాచుల కు ఈ నిర్ణయాన్ని కొనసాగిస్తారా? అనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

**టికెట్లపై అనిశ్చితి..**

ఈ ఎన్నికల ప్రభావం ఇప్పటికే టికెట్ విక్రయాల్లో కనిపిస్తోంది. అధికారిక ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లో జనవరి 14 నుంచి 16 వరకు జరిగే మ్యాచ్‌లకు టికెట్లు అందుబాటులో లేవు. ఇదే పరిస్థితి కొనసాగితే మూడు మ్యాచ్‌లు ప్రేక్షకులు లేకుండానే జరగనున్నాయి. జనవరి 14న ఢిల్లీ క్యాపిటల్స్- యూపీ వారియర్స్, జనవరి 15న ముంబై ఇండియన్స్- యూపీ వారియర్స్, జనవరి 16న గుజరాత్ జెయింట్స్–రాయల్ ఛాలెంజ ర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి.



**బీసీసీఐ మౌనం..**

డబ్ల్యూపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను బీసీసీఐ నవంబర్ 29న విడుదల చేయగా.. ఎన్నికల తేదీలు మాత్రం డిసెంబర్ 15న ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే డబ్ల్యూపీఎల్ కమిటీకి సమాచారం అందినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ స్టేడియానికి ఫ్యాన్స్ ఎంట్రీపై బీసీసీఐ ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడంతో అభిమానుల్లో గందరగోళం నెలకొంది. టోర్నమెంట్ ఆరంభంలో మాత్రం స్టేడియాలు కళకళ లాడాయి. ప్రారంభ మ్యాచ్‌కు దాదాపు పూర్తి స్థాయి ప్రేక్షకులు హాజరుకాగా.. వీకెండ్ డబుల్ హెడ్డర్లకు కూడా మంచి స్పందన లభించింది. మహిళల క్రికెట్‌పై అభిమానుల ఆసక్తి పెరుగుతున్న వేళ ఈ నిర్ణయం నిరాశ కలిగిస్తోంది.

### సిరీస్ నుంచి వాషింగ్టన్ సుందర్ ఔట్..

# ఆ స్థానంలో ఆడేది ఎవరంటే?

టీమిండియాకు మరో షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ న్యూజిలాండ్ వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. ఈ విషయం బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఆదివారం వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో వాషీ.. వెన్నునొప్పితో ఇబ్బంది పడిన సంగతి తెలిసిందే. ఐదు ఓవర్లు వేసిన తర్వాత నొప్పి తీవ్రతరం కావడంతో మైదానాన్ని వీడాడు. అతడి స్థానంలో ధ్రువ్ జురెల్ ఫీల్డింగ్ చేశాడు. అయితే ఛేదనలో మాత్రం నొప్పిని భరిస్తూనే క్రీజులోకి వచ్చాడు. వికెట్ల మధ్య పరుగెత్తడానికి కూడా సుందర్ చాలా ఇబ్బంది పడ్డాడు. తర్వాతి మ్యాచులకు అతడు అందుబాటులో ఉంటాడా? లేదా? అనే సందేహాల నడుమ బీసీసీఐ అధికారికంగా స్పందించింది. 'వాషింగ్టన్ సుందర్‌కు పక్కటెముకల్లో చీలిక ఏర్పడింది. తదుపరి స్కాన్ల తర్వాత వైద్యుల అభిప్రాయం మేరకు సుందర్ ఆటపై అప్‌డేట్ ఇస్తాం. అయితే



ప్రస్తుతానికి మిగిలిన రెండు వన్డేలకు అతను అందుబాటులో ఉండడు' అని బీసీసీఐ పేర్కొంది.

**బదోని అరంగేట్రం..**

సుందర్ స్థానంలో సెలక్షన్ కమిటీ ఢిల్లీకి చెందిన యువ ఆటగాడు అయుష్ బదోనిని ఎంపిక చేసింది. రెండో వన్డే జరిగే రాజ్‌కోట్‌లో అతను



జట్టుతో చేరనున్నాడు. ఇది బదోనికి అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో తొలి అవకాశం కావడం విశేషం. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే లక్నో సూపర్ జెయింట్స్ అతన్ని రిటైన్ చేసుకోగా, ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఆడుతూ నిలకడైన ప్రదర్శన ఇస్తున్నాడు.

చైతన్య రథం

# సినిమా

మంగళవారం 13 జనవరి 2026

# ఇక ఆచీతూచీ అడుగేయాలి

### శ్రీలీలకు సీనియర్ల సలహాలు



వరుస హిట్ చిత్రాలతో టాలీవుడ్‌లో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇటీవల కష్టకాలంలో పడినట్లు కనిపిస్తోంది. ఆమెకు విజయాల కంటే పరాజయాలే ఎక్కువగా ఎదురవుతున్నా యి. వరుసగా సినిమాలు చేస్తూ అభిమా నులను ఎంటర్‌టైన్ చేయాలని ఈ బ్యూటీ భావిస్తున్నప్పటికీ ఆమె తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో ఖాళీ దొరికినప్పుడల్లా హిందీ, తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. ఈ క్రమంలో శివకార్తికేయన్ నటించిన 'పరాశక్తి'లో ఆమె కూడా స్థానం సంపా పించింది. ఈ సినిమా తమిళంలో రిలీజ్ అయింది.కానీ అక్కడి ప్రేక్షకులను ఆకట్టు కోలేకపోయింది. ఈమూవీకి అక్కడ చాలా నిరాశాజనకమైన స్పందన దక్కింది. దీంతో ఈ చిత్రం భారీ డిజాస్టర్ దిశగా సాగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా శివకార్తికేయన్ మంచి చిత్రాలు చేసినప్పటికీ, 'పరాశక్తి' ఆయన కెరీర్‌లో ఇటీవలి కాలంలోనే అతిపెద్ద ఫ్లాప్‌గా నిలుస్తోంది. ఈ సినిమాతో శ్రీలీలకు తమిళంలో కూడా చేదు అనుభవం ఎదురైంది. ప్రస్తుతం ఆమె పవన్ కల్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్‌ను పూర్తి చేసింది. అలాగే కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన ఆమె తొలి హిందీ చిత్రాన్ని కూడా ముగించింది. అయితే ఇప్పటి వరకు కొత్త తెలుగు సినిమాను ప్రకటించలేదు. రానున్న రోజుల్లో కొత్త ప్రాజెక్టులకు సంతకం చేసే ముందు శ్రీలీల మరింత జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పాన్ ఇండియా స్థాయిలో ప్రభాస్ మరో సినీమా

### సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో సరికొత్తగా...




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టార్ లైనప్‌లో భారీ అంచనాలు ఉన్న సినిమా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఈ సినిమాలో త్రుప్తి దిమ్రిని హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే, విడుదలైన ఈ సినిమా పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ బజ్‌ని సృష్టించింది. కాగా తాజాగా ఈ సినిమాలో ప్రభాస్‌పై ఓ వైల్డ్ ఫ్లాష్ బ్యాక్ ఉంటుందని.. ఈ ఫ్లాష్ బ్యాక్‌లో ప్రభాస్ పాత్ర పూర్తిగా నెగిటివ్ షేడ్స్‌తో సాగుతుందని తెలుస్తోంది.

ప్రభాస్ లుక్ కూడా పక్కా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉంటుందట. పైగా ఈ ఫ్లాష్ బ్యాక్ అంతా భారీ యాక్షన్‌తో సాగుతుందని.. అలాగే వైల్డ్ విజువల్ వండర్‌గా కూడా ఉంటుందని తెలుస్తోంది. మొత్తానికి ఈ యాక్షన్ ఫ్లాష్ బ్యాక్ సినిమా మొత్తంలోనే మెయిన్ హైలైట్‌గా ఉంటుందట. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో సందీప్‌రెడ్డితో మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేశాడు. ఈ చిత్రాన్ని టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందని తెలుస్తోంది.

# ఆద్యంతం వినోదం... ఉద్వేగం.. సుమధురం.. రసవత్తరం!

### అలరించిన అగ్రశ్రేణి తారల నటనా పటిమ

### రాణించిన రావిపూడి అనిల్ వినోద భరిత ప్రణాళికా వైవిధ్యం




ఈ సంక్రాంతి కానుకగా ప్లాన్ చేసిన సాలిడ్ ఎంటర్టైనర్ చిత్రాల్లో ఫ్యామిలీ ఆడియెన్స్‌లో విపరీతమైన ఉత్సుకతను నమోదు చేసిన అవైటెడ్ చిత్రం "మన శంకర వరప్రసాద్ గారు" కూడా ఒకటిగా నిలుస్తుంది. భారతీయ సెక్యూరిటీ ఏజెన్సీలో చీఫ్ సెక్యూరిటీ అడ్వైజర్ శంకర వరప్రసాద్ (చిరంజీవి) ఒక మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ కూడా ఇలా తనకి పరిచయమైన ఓ పేరు మోసిన బిజినెస్ మ్యాగ్నెట్ జీవీఆర్ గ్రూప్స్ కంపెనీ అధినేత్రి శశిరేఖ (నయనతార)తో మాట లేకుండా జరిగిన పరిచయం పెళ్లి వరకూ వెళ్ళిపోతుంది. కానీ ఆమె తండ్రి (సచిన్ ఖేడేకర్) మాత్రం ప్రసాద్‌ని శశిరేఖ, పిల్లలు నుంచి విడదీస్తాడు. మరి వీరి విడాకులకు గల అంత బలమైన కారణం ఏంటి? మళ్ళీ వరప్రసాద్ ఎలా వారి కుటుంబంలోకి ఎంటర్ అయ్యాడు? అక్కడ తనకి పోటీకి వచ్చిన మైనింగ్ మొఘల్ వెంకీ గౌడ (వెంకటేష్) ఎంట్రీ తర్వాత ఎలా మారింది. ఈ క్రమంలో సస్పెండెడ్ పోలీస్ వీరేంద్ర పాండే (సుదేవ్ నైర్) ఎందుకు శశిరేఖ, పిల్లలని చంపాలని చూస్తాడు అనేవి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని చూడాల్సిందే. దర్శకుడు అనీల్ రావిపూడి మీద ఒక మీమ్ లాంటిది ఉంటుంది. 'నేను మీకు దొరకనురా' అని అది నూటికి నూరుపాళ్లు నిజమే అని ఈ సినిమా చూసిన ఆడియెన్స్‌కు ఒక క్లారిటీ వచ్చేస్తుంది. ఇద్దరు సీనియర్ సూపర్ స్టార్లను తన చేతికిచ్చి ఒక సాలిడ్ ఎంటర్టైనర్ తీయమని ఫ్రీడమ్ ఇస్తే ఎలా ఉంటుందో అందుకు కావాల్సిన సామాగ్రి అంతా కూడబెట్టి ఈ సంక్రాంతికి ఇళ్లలో చేసుకునే కలగూర తరహాలో రుచిగా, శుచిగా చేసి పెట్టారని చెప్పొచ్చు. సినిమా ఆద్యంతం ఎక్కడా బోర్ లేకుండా మంచి వినోదాత్మకంగా నడిచింది. ఇక మెగాస్టార్ నుంచి చాలా కాలంగా మిస్ అవుతున్న వింటేజ్ కామెడీ అండ్ మాస్ వైబ్స్‌ని దర్శకుడు సమతూకంగా ఆవిష్కరించారు. మెగాస్టార్ స్వాగ్ గాని ఎమోషన్స్ గాని ముఖ్యంగా కామెడీ టైమింగ్ ఇందులో అదిరిపోయాయి. అంతే కాకుండా అనీల్ రావిపూడి మార్క్ ఆసనాలు, ప్రతిజ్ఞలు లాంటివి అమితంగా అలరిస్తాయి.

తొలి సగంలో ఒకదాని తర్వాత ఒకటిగా పంచులు పడుతూనే ఉంటాయి. మీరు నవ్వుకోండి అన్నట్టు అనీల్ డిజైన్ చేసి ఆడియెన్స్ మీదకి వదిలేశారు. మరీ ముఖ్యంగా బుల్లిరాజు (మాస్టర్ రేవంత్) ఎపిసోడ్స్ అయితే మరో లెవెల్లో వర్కౌట్ అయ్యాయి. మిగతా సగం కూడా ఎక్కడా తగ్గలేదు. ఎమోషన్స్ కూడా సమతూకంగా దర్శకుడు తీసుకెళ్లిన విధానం ప్రేక్షకులను తప్పకుండా మెప్పిస్తుంది. ముఖ్యంగా వెంకీ మామ తెరపైకి వచ్చిన తర్వాత నుంచి సినిమా ఎండింగ్ వరకు అలఓకగా ఆహ్లాదంగా సాగిపోయింది. ఇక మెగాస్టార్ అండ్ వెంకీ మామ ఇద్దరి మీద వచ్చిన ప్రతీ సీన్ ఎక్కడా తగ్గలేదు. ఒకరి పాటకి ఒకరు డాన్స్ లు ఒకరి డైలాగ్‌లు ఒకరు చెప్తూ ఉంటే ఆ ఫీల్ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయాల్సిందే. ఇక వెంకీ మామ కూడా తన రోల్‌లో చాలా హ్యాండ్సమ్ అండ్ డైనమిక్‌గా కనిపించారు. వీరితో పాటుగా నయనతార రోల్ కూడా చాలా బాగుంది. తన పాత్రలో హృద్యమంగా సినిమా మొత్తం ప్రతిభాన్వితంగా సాగింది. ఒక్క మాటలో తన రోల్ లో నయన్ బాగా చేశారు. ఇక కొంచెం నెగిటివ్ అండ్ ఫన్ టచ్‌లో సచిన్ ఖేడేకర్ రోల్ కూడా అనీల్ రావిపూడి మార్క్ ఆవిష్కరణ వర్కౌట్ అవుతాయి. వీరితో పాటుగా క్యాథరిన్, హర్షవర్ధన్ ఇంకా అభినవ్‌లో మెగాస్టార్‌తోనే ఆద్యంతం ఉంటూ తమ రోల్స్ లో బాగా చేశారు. అలాగే వారికీ చిరుకి నడుమ కామెడీ సీన్లు అలరించి ఆకట్టుకున్నాయి. ఇక సీనియర్ నటి జరీనా వాహబ్ కూడా బాగా చేశారు. తనకి నయన్‌కి నడుమ ఓ ఎమోషనల్ సీన్ గుండెలను హత్తుకుంటుంది. టాలీవుడ్ ఆడియెన్స్‌లో ఒకో దర్శకుని సినిమా అంటే కొన్ని కొన్ని అంశాలు పక్కన పెట్టేయాలని ప్రేక్షక మహాశయులు వెసులుబాటు ఇస్తారు. అలానే అనీల్ రావిపూడి సినిమాల విషయంలో కూడా కథ పరంగా పెద్దగా ఆశించకూడదు అనే స్పష్టత ఉంటుంది. అంత బలమైన కథ లేకపోయినా చూసిన తెలిసిన లైన్‌లోనే ఇది కూడా కనిపిస్తుంది. కొన్ని సీన్స్ అక్కడక్కడా రొటీన్ ఫీల్ కలిగిస్తాయి. అలాగే సెకండాఫ్‌లో కొంచెం డ్రాగ్ అనిపిస్తుంది. కానీ తర్వాత సెట్టవుతుంది. అలాగే మెగాస్టార్ తో అనీల్ చాలా వరకు కామెడీ పండించారు కానీ ఇంకా తనలోని కామెడీ టైమింగ్ ని తోడుకొని ఉండొచ్చు. ఈ చిత్రంలో నిర్మాణ విలువలు డీసెంట్‌గా ఉన్నాయి. సినిమాకి కావాల్సిన సెటప్, ప్రొడక్షన్ డిజైన్ బాగానే చేసుకున్నారు. ఇక భీమ్స్ సాలిడ్ వర్క్ అందించాడు కొన్ని తన మార్క్ ఫోక్ సాంగ్స్ కూడా సెపరేట్ గా అందించాడు. అలాగే సాంగ్స్ ఆల్రెడీ హిట్, బాక్గ్రౌండ్ స్కోర్ కూడా చాలా బాగా అందించాడు. కావాల్సిన సీన్స్ ని తన స్కోర్ తో ఎలివేట్ చేసాడు. కెమెరా వర్క్ డీసెంట్ గా ఉంది. తమ్మిరాజు ఎడిటింగ్ కూడా బాగానే ఉంది సెకండాఫ్ లో కొంచెం కేర్ తీసుకోవాల్సింది. అలాగే ఫైట్ సీక్వెన్స్ లు చాలా బాగా ప్లాన్ చేశారు. మెగాస్టార్ పై స్టైలిష్ టేకింగ్ అదిరింది. ఇక దర్శకుడు అనీల్ రావిపూడి పనితనంకి వస్తే.. పైన చెప్పిన విధంగానే తన వర్క్ మాత్రం గత సినిమాలతో పోలిస్తే చాలా బెటర్‌గానే అనిపిస్తుంది. కథ పరంగా పక్కన పెట్టేస్తే.. తన కథనం మాత్రం బాగా ప్లాన్ చేసుకున్నారు. ఎక్కడా బోర్ లేకుండా ప్లాన్ చేసుకున్న సీక్వెన్స్ అన్నీ వర్కౌట్ అవుతాయి. ముఖ్యంగా తన గత సినిమాల విషయంలో వినిపించే క్రింజ్ అనే కామెంట్స్‌కి ఇందులో తావు ఇవ్వలేదు. ఆ రేంజ్ లో సర్ప్రైజ్ చేస్తాడు. అలాగే ఫ్యామిలీ ఆడియెన్స్ టార్గెట్‌గా డిజైన్ చేసుకున్న సన్నివేశాలు గాని డైలాగ్స్ గాని డిజైన్ చేయడంలో తన రైటింగ్ టీం నుంచి మంచి ఫలితాలను అందుకుని ప్రేక్షకులకు అం భార్య, భర్తలు వారి మధ్య స్పర్థలు వచ్చాక జరిగే పరిణామాలపై కామెడీ యాంగిల్ లోనే కాకుండా ఎలా సర్దుకుపోవాలి అనే పాయింట్ ని కూడా డీసెంట్ గా చెప్పారు. దానికి తోడు కావాల్సినంత ఫన్ అందించడం బోనస్..

పండగకి వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు'. తమ కోసం థియేటర్స్‌కి వచ్చిన ఆడియెన్స్‌ని ఏమాత్రం డిజప్పాయింట్ చేయకుండా పంపుతారు. వినోదాత్మకంగా సాగే సాలిడ్ కామెడీ ఎపిసోడ్స్ అన్ని వర్గాల ఆడియెన్స్ ని థియేటర్స్‌లో అలరిస్తాయి. మెగాస్టార్ నుంచి కావాల్సిన ఎలిమెంట్స్ అన్నీ పుష్కలంగా ఉన్నాయి. అదే విధంగా వెంకీ మామ ఎపిసోడ్స్ అయితే ఆడియెన్స్‌కి బోనస్. ఇక ఇద్దరి కాంబినేషన్‌లో సీన్స్ అయితే ట్రీట్‌గానిలుస్తాయి. వీటిని మించి అనీల్ రావిపూడి వర్క్ బ్యాలన్స్డ్‌గా ఉంది. ఇవే కాకుండా బ్యూటిఫుల్ ఎమోషన్స్ తో కూడిన ఈ చిత్రంని ఈ పండుగకి థియేటర్స్‌లో చూసి ఆనందం పొందొచ్చు.

# ప్రేక్షకుల ముంగిట భర్త మహాశయులు

### హీరోగా మాస్ మహారాజా రవితేజ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, కిశోర్ తిరుమల దర్శకత్వంలో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా రాబోతుంది. ఈ సినిమాలో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. కాగా ఈచిత్రం సెన్సార్ లాంఛనాలను పూర్తి చేసుకుని, యూ/ఏ సర్టిఫికేట్‌ను పొందిందని చిత్ర నిర్మాతలు ప్రకటించారు. ఇక తాజా అప్‌డేట్ ప్రకారం, ఈ సినిమా నిడివి 2 గంటల 10 నిమిషాలు అని తెలుస్తోంది. ఈ చిత్రానికి ఈ రన్‌టైమ్ చాలా ప్లస్ కానుంది. ఈ సినిమాలో 'డింపుల్ హయతి, ఆషిక రంగనాథం పాత్రల మధ్య రవితేజ పాత్ర ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నదీ అనే కోణంలో వచ్చే సీన్స్ చాలా బాగున్నాయట. బీమ్స్ సీసీ రోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా బుధవారం విడుదల కానుంది. ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా సినిమాలో కామెడీ ఎలిమెంట్స్ బాగా పండాయని టాక్ ఉంది. మరి ఈ సినిమా ఏ రేంజ్ విజయం సాధిస్తుందో చూడాలి.